http://www.agnidharanews.com

# అగ్నిధార

శనివారం 11 జూలై 2026

నిజాల నిప్పు కణిక

ఎడిటర్: చేగొండ రవి కుమార్ యాదవ్

పేజీలు : 5 వెల : 5/-

Published from Peddapalli Ciculated by Hyderabad, , , Sangareddy, jagityala, Rangareddy, Khammam,Medchal Medak Siddipet, Nalgonda, , warangal, Nizamabad

## విలేకరులు కావలెను

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న అగ్నిధార తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. అన్ని జిల్లాలు, డివిజన్లు, మున్సిపల్ మరియు మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను.

ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

సెల్ : 80088 17828

## ఉక్కపోతతో అల్లాడుతున్న బ్రిటన్

- ఇదే అదనుగా నాసా టెక్నాలజీ అంటూ నకిలీ ఏసీల అమ్మకం!
- యూకేలో పోర్టబుల్ ఏసీల పేరిట భారీ ఆన్‌లైన్ మోసం
- నాసా టెక్నాలజీ, 90 సెకన్లలో కూలింగ్ అంటూ తప్పుడు ప్రచారం
- ఇవి ఏసీలు కావు, కేవలం తడి అట్టలున్న ఫ్యాన్లు మాత్రమే
- ఇలాంటి ప్రకటనల పట్ల అప్రమత్తంగా ఉండాలని అధికారుల హెచ్చరిక




## ఇతర దేశాలపై ఆధారపడడాన్ని తగ్గించడమే లక్ష్యం

- ఈ20 పెట్రోల్‌తో వాహనాల మైలేజీ 3 నుంచి 5 శాతం తగ్గొచ్చు : కేంద్రం
- ఈ 20 పెట్రోల్‌తో మంచి ఇంజిన్ పనితీరు, మెరుగైన పికప్, తక్కువ కర్బన ఉద్గారాల విడుదల వంటి ఉపయోగాలు ఉన్నాయని వెల్లడి
- 2025–26 ఇథనాల్ సరఫరా సంవత్సరంలో 20 శాతం మిశ్రమాన్ని చేరుకుంది





## ఆల్కహాల్ ఉన్న ఔషధాలపై కేంద్రం నిఘా

- ప్రిస్క్రిప్షన్ ఉంటేనే విక్రయాలు
- ఔషధాల్లో 12 శాతానికి మించి ఆల్కహాల్ ఉంటే లైసెన్స్ తప్పనిసరి
- ప్రిస్క్రిప్షన్ ఉంటేనే విక్రయించాలి
- ఔషధాల దుర్వినియోగాన్ని అరికట్టడమే లక్ష్యంగా కేంద్రం కీలక నిర్ణయం



## మత్స్య రంగం బలోపేతంపై సర్కారు ప్రత్యేక దృష్టి

- అంతర్జాతీయ మంచినీటి చేపల ఎగుమతుల కేంద్రం
- రూ.50 కోట్ల వ్యయంతో నిర్మాణం
- ఇప్పటికే దేశంలో మంచి నీటి చేపల ఉత్పత్తిలో అగ్రస్థానంలో తెలంగాణ
- తొలిసారిగా కోహెడలో ఇంటర్నేషనల్ మంచి నీటి చేపల ఎగుమతుల కేంద్రం

హైదరాబాద్

రాష్ట్రంలో మత్స్య రంగం బలోపేతంపై సర్కారు ప్రత్యేక దృష్టి సారించింది. ఇప్పటికే దేశంలో మంచి నీటి చేపల ఉత్పత్తలో అగ్రస్థానంలో ఉన్న తెలంగాణలో చేపల ఉత్పత్తి, ఉత్పాదకత పెంపొందించేందుకు పెద్ద ఎత్తున చర్యలు తీసుకుంటోంది. ఈ నేపథ్యంలో తొలిసారిగా కోహెడలో ఇంటర్నేషనల్ మంచి నీటి చేపల ఎగుమతుల కేంద్రం కొలువు తీరనుంది. - మిగతా3లో

# మళ్లీ మాదే అధికారం

- భద్రాద్రి రామయ్య మీద ఒట్టు
- వచ్చే ఎన్నికల్లో భారీ మెజార్టీతో మళ్లీ అధికారంలోకి వస్తాం
- రైతు ఆశీర్వాద సభలో రైతు భరోసా నిధులు విడుదల చేసిన సీఎం రేవంత్ రెడ్డి
- అసెంబ్లీ సీట్లు 119 నుంచి 182కు పెరుగుతాయని వెల్లడి
- ప్రతిపక్షాలను ఓడించేందుకు రోజూ 18 గంటలు పని చేస్తాం
- కేసీఆర్ కుటుంబాన్ని మళ్లీ ఓడించే వరకు విశ్రమించనని స్పష్టం
- రాజకీయంగా తనకు పాలమూరు ప్రాణం..
- తన రాజకీయ ఎదుగుదలలో ఖమ్మం గుండెకాయ



హైదరాబాద్

వచ్చే శాసనసభ ఎన్నికలు 2028 డిసెంబర్‌లో జరగవని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. 2029 మే, జూన్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరుగుతాయని తెలిపారు. వచ్చే పార్లమెంట్ సమావేశాల్లో డీలిమిటేషన్ బిల్లు ఆమోదించుకు నేందుకు బీజేపీ యత్నిస్తోందన్న రేవంత్ రెడ్డి, అసెంబ్లీ సీట్లు 119 నుంచి 182కు, పార్లమెంట్ సీట్లు 17 నుంచి 26కు పెరుగుతాయని వెల్లడించారు. భద్రాచలం రాముడి మీద ఒట్టు, వచ్చే ఎన్నికల్లో 117 సీట్లు గెలిచి మళ్లీ అధికారంలోకి వస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ క్రమంలోనే కేసీఆర్, అతని బంధువులు, దొంగ సర్వేలను ఓడిస్తామని సవాల్ చేశారు. ప్రతిపక్షాలను ఓడించేందుకు రోజూ 18 గంటలు పని - మిగతా3లో



## 2030 కామన్వెల్త్ గేమ్స్‌కు ఆతిథ్యం ఇచ్చేందుకు రెడీ

- చెన్నైలో బిగ్ బాష్ లీగ్ మ్యాచ్
- 2036లో భారత్‌లో ఒలింపిక్స్ నిర్వహించడానికి తీవ్రంగా శ్రమిస్తున్నామన్న మోదీ
- క్రీడా మౌలిక సదుపాయాలను భారీ స్థాయిలో అభివృద్ధి చేయనున్నట్లు వెల్లడి



## తొక్కిసలాట సమయంలో పోలీసులు నాటకం చూశారు

- బాధిత కుటుంబాలకు ఉద్యోగాలు ఇచ్చిన విజయ్ ప్రభుత్వం
- తొక్కిసలాట తర్వాత సీఎం హోదాలో తొలిసారి కరూర్‌కు విజయ్
- కరూర్ తొక్కిసలాట మృతుల కుటుంబాలకు ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చిన విజయ్ ప్రభుత్వం

# రెండు చోట్ల ఓటు ఉంటే ఏడాది జైలు

- 'సర్' పొడిగింపు మా పరిధిలో లేదు
- ఓటరు జాబితా ప్రక్షాళనలో భాగంగా ఎస్ఐఆర్
- జూన్ 25 నుంచి జులై 24 వరకు ఎన్యూమరేషన్ పత్రాల పంపిణీ
- ఇంటింటికీ వెళ్లి ఎన్యూమరేషన్ పత్రాల అందజేత



హైదరాబాద్

తెలంగాణ వ్యాప్తంగా 'సర్' ప్రక్రియ ప్రశాంతంగా జరుగుతుందని తెలంగాణ ఎన్నికల ప్రధాన అధికారి సుదర్శన్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. 98 శాతం ఎన్యూమరేషన్ పత్రాల పంపిణీ జరిగిందని.. ఈనెల 24వ తేదీ వరకు పత్రాల డిజిటల్ ప్రక్రియ కొనసాగుతుందన్నారు. ఎన్యూమరేషన్ ఫామ్స్ రాకపోతే ఆగష్టులో ఫామ్ 6, 8 ఇస్తారని.. నింపి ఇవ్వాలన్నారు. 'సర్' ప్రక్రియ ముగిసిన తర్వాత కొత్త - మిగతా3లో

# రాష్ట్రంలో తాండవిస్తున్న కరవు



- రానున్న 3 నెలలూ లోటు వర్షపాతమే!
- 19 జిల్లాల్లో వర్షాభావ పరిస్థితులే
- అక్టోబర్ వరకు సాధారణం కన్నా తక్కువ వర్షాలే కురిసే అవకాశం
- వెలవెలబోతున్న కృష్ణా, గోదావరి బేసిన్లు
- జలాశయాల్లో గణనీయంగా తగ్గిన నీటి నిల్వలు
- ఎల్‌నినోతో తెలంగాణలో కరవు

హైదరాబాద్

రాష్ట్రంలో కరవు తాండవిస్తోంది. వానాకాలంలో కీలకమైన జూన్ మాసాంతం ఒక్క భారీ వర్షం కూడా కురవకుండా, గాలి చినుకులతోనే గడిచిపోయింది. ప్రస్తుతం జులై రెండో వారంలోకి కూడా అడుగుపెట్టాం. అయినా ఇప్పటికీ ఆశిం చిన మేరకు వర్షపాతం నమోదు కాలేదు. దీంతో అప్రమత్తమైన సర్కారు ప్రత్యామ్నాయ మార్గాలపై దృష్టి పెట్టింది. వర్షాభావ పరిస్థితుల దృష్ట్యా మెట్ట పంటల సాగుపై అన్నదాతలకు అవగాహన కల్పించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసింది. జులైలో సగటు కన్నా 15 శాతం లోటు వర్షపాతం నమోదు కావడం సర్వత్రా ఆందోళన కలిగిస్తోంది. రాష్ట్రంలో జులై 9 నాటికి 185.4 మిల్లీ - మిగతా3లో




## జాతీయ గీతం తప్పనిసరి!

- జాతీయ గీతం జనగణమన, వందేమాతరం ఆలాపనపై కేంద్రం కీలక ఆదేశాలు
- జాతీయ గీతం, జాతీయ గేయం ఆలాపనలో సరైన సాహిత్యం, ఉచ్ఛారణ తప్పనిసరి
- కేంద్ర హోం శాఖ కీలక ఆదేశాలు
- వందేమాతరం 150వ వార్షికోత్సవం సందర్భంగా మార్గదర్శకాల్ని పునరుద్ధాటించిన కేంద్రం

## ముత్తూట్ ఫైనాన్స్‌లో భారీ మోసం

- కస్టమర్ల బంగారాన్ని మరో సంస్థలో తాకట్టు పెట్టిన మేనేజర్
- హైదరాబాద్‌లోని ముత్తూట్ ఫైనాన్స్‌లో వెలుగుచూసిన వైనం
- కస్టమర్ల బంగారాన్ని దుర్వినియోగం చేశారని బ్రాంచ్ మేనేజర్‌పై ఆరోపణ
- తక్కువ వడ్డీ ఆశ చూపి సొంత ఖాతాలకు డబ్బు మళ్లింపు
- మేనేజర్ ప్రియాంక రెడ్డిపై కేసు నమోదు చేసిన కేపీహెచ్‌బీ పోలీసులు



# ఆల్కహాల్ ఉన్న ఔషధాలపై కేంద్రం నిఘా



ఔషధాల దుర్వినియోగాన్ని అరికట్టడం, వాటిని మత్తు కోసం వాడకుండా నిరోధించేందుకు కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. 12 శాతానికి పైగా ఇథైల్ ఆల్కహాల్ ఉండే ఔషధాలకు ఇకపై లైసెన్స్ తప్పనిసరి చేసింది. వీటికి కఠిన నియంత్రణలు వర్తిస్తాయని, ఈ ఔషధాలు విక్రయించాలంటే లైసెన్స్, డాక్టర్ ప్రిస్క్రిప్షన్ తప్పనిసరిగా ఉండాలని స్పష్టం చేసింది. 12 శాతానికి పైగా ఇథైల్ ఆల్కహాల్ ఉండే ఔషధాలకు ఇప్పటి వరకు లైసెన్స్ నుంచి మినహాయింపు ఉండేది. అయితే తాజాగా ఈ మినహాయింపును ప్రభుత్వం రద్దు చేసింది. డ్రగ్స్ రూల్స్, 1945లోని షెడ్యూల్ ఖ ప్రకారం, ఇప్పటి వరకు యాలకులు, అల్లం, ఇతర సుగంధ ద్రవ్యాలతో తయారు చేసిన 'టింక్చర్స్' లాంటి కొన్ని ఔషధ ఉత్పత్తులకు ఇంత వరకు లైసెన్స్ అవసరం లేకుండా మినహాయింపు ఉండేదని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వశాఖ తెలిపింది. అయితే ఈ రకమైన కొన్ని ఔషధాల్లో ఇథైల్ ఆల్కహాల్ పరిమాణం చాలా ఎక్కువగా ఉంటోంది. కొన్నింటిలో అయితే ఏకంగా 80 నుంచి 90 శాతం వరకు ఆల్కహాల్ ఉంటోంది. అందువల్ల వీటిని మత్తు కోసం దుర్వినియోగం చేసే అవకాశం ఎక్కువగా ఉందని ప్రభుత్వం గుర్తించింది.

ఈ సమస్యను పరిష్కరించడానికి 30 మిల్లీ లీటర్ల కంటే ఎక్కువ పరిమాణంలో ఉండి, 12 శాతానికిపైగా పైగా ఇథైల్ ఆల్కహాల్ కలిగిన అన్ని రకాల ఔషధాలకు షెడ్యూల్–కె కింద ఇచ్చే మినహాయింపును ప్రభుత్వం రద్దు చేసింది. ఇటువంటి ఉత్పత్తులకు ఇకపై 'డ్రగ్స్ అండ్ కాస్మెటిక్స్ యాక్ట్, 1940' కింద అవసరమైన లైసెన్సులను కచ్చితంగా తీసుకోవాల్సి ఉంటుంది. అంతేకాదు, ఈ సవరణ ద్వారా ఈ ఔషధాలను డ్రగ్స్ రూల్స్, 1945లోని షెడ్యూల్ ఎ1 పరిధిలోకి మార్చారు. దీని ప్రకారం, రిజిస్టర్డ్ డాక్టర్ రాసిన మందుల చీటీ ఉంటేనే ఈ ఔషధాలను విక్రయించాల్సి ఉంటుంది. అలాగే ఆ విక్రయాలకు సంబంధించిన రికార్డులను చాలా కఠినంగా నిర్వహించాల్సి ఉంటుంది.

"ఈ సవరణ ద్వారా ఆల్కహాల్ ఉన్న ఔషధ ఉత్పత్తులపై నియంత్రణ ఏర్పడుతుంది. ఇవి కేవలం గుర్తింపు పొందిన ఫార్మాస్యూటికల్ సప్లై చైన్ ద్వారానే సరఫరా అవుతాయి. ఫలితంగా ఈ డ్రగ్స్ పక్కదారి పట్టే అవకాశం, దుర్వినియోగం అయ్యే ప్రమాదం చాలా వరకు తగ్గుతుంది. అదే సమయంలో నిజమైన వైద్య అవసరాల కోసం ఇవి నిరంతరం అందుబాటులో ఉంటాయి" అని కేంద్ర ఆరోగ్య మంత్రిత్వశాఖ పేర్కొంది.

ప్రస్తుతం ఉన్న డ్రగ్స్ నిబంధనల ప్రకారం, వివిధ సంప్రదాయ వైద్య విధానాల్లో ఇప్పటికే ఆల్కహాల్ పరిమితులు అమలులో ఉన్నాయి. రూల్ 161 ప్రకారం, ఆయుర్వేద, సిద్ధ, యునాని సిరప్?లలో గరిష్ఠంగా 16 శాతం ఆల్కహాల్? మాత్రమే అనుమతిస్తారు. అదే విధంగా రూల్? 106బీ ప్రకారం, హోమియోపతి మందుల్లో ఆల్కహాల్ పరిమాణం 12 శాతానికి పరిమితం చేస్తారు. తాజా సవరణ ప్రకారం, కేవలం యాలకులు, అల్లం, ఇతర సుగంధ ద్రవ్యాలు ఉన్నాయనే కారణంతో 12 శాతానికి పైగా ఇథైల్ ఆల్కహాల్ ఉన్న ఔషధాలకు ఇకపై షెడ్యూల్?–కె కింద మినహాయింపు ఇవ్వరు. నిజమైన వైద్య అవసరాల కోసం వీటిని నిరంతరం అందుబాటులో ఉంచుతూనే, దుర్వినియోగాన్ని అరికట్టడానికి ఈ కీలక నిర్ణయం తీసుకున్నారు. ఔషధాల నియంత్రణ వ్యవస్థను బలోపేతం చేయడం, మందుల బాధ్యతాయుమైన, సరైన వినియోగాన్ని ప్రోత్సహించడం, ప్రజారోగ్యాన్ని రక్షించడమే లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ తెలిపింది. దీనికి సంబంధించిన పూర్తి వివరాలతో కూడిన గెజిట్? నోటిఫికేషన్? ఆరోగ్య మంత్రిత్వశాఖ తన అధికారిక వెబ్?సైట్?లో అందుబాటులో ఉంటుంది.

# జాతీయ గీతం తప్పనిసరి!




జాతీయ గీతం జనగణమన, జాతీయ గేయం వందేమాతరం ఆలపించేటప్పుడు ఎలాంటి తప్పులు దొర్లకుండా చూడాలని కేంద్ర హోం మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. వీటిని ఆలపించేటప్పుడు లేదా వాయిద్య ప్రదర్శన సమయంలో అధికారికంగా నిర్దేశించిన సాహిత్యాన్ని, స్పష్టమైన ఉచ్ఛారణను, పదాల స్పష్టతను తప్పనిసరిగా పాటించాలని ఆదేశించింది. అధికారిక లిపిని, పద వినియోగాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ మార్చకూడదని పేర్కొంది. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వ శాఖలతో సహా అన్ని రాష్ట్రాల గవర్నర్ కార్యాలయాలకు జులై 9న హోం శాఖ తాజా మార్గదర్శకాలను జారీ చేసింది. ఈ ఉత్తర్వుల్లో జాతీయ గీతం, జాతీయ గేయాన్ని ఏ సందర్భాల్లో తప్పనిసరిగా ఆలపించాలి లేదా వినిపించాలి. ఏ సందర్భంలో అవసరాన్ని బట్టి వినిపించొచ్చు అనే దానికి సంబంధించి ఇప్పటికే అమల్లో ఉన్న నిబంధనల్ని హోం శాఖ పునరుద్ఘాటించింది. హోం శాఖ ఆదేశాల ప్రకారం– జాతీయ గీతం, జాతీయ గేయాలను ఆలపించే లేదా ప్లే చేసే ప్రతి సందర్భంలోనూ అధికారికంగా ఆమోదించిన సాహిత్యాన్నే ఉపయోగించాలి. పదాల ఉచ్ఛారణ, స్పష్టతలో (డిక్షన్) ఎలాంటి పొరపాట్లు జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేసింది. ఇందుకు సంబంధించిన అధికారిక సాహిత్యం, ఉచ్ఛారణ మార్గదర్శకాలను హోం శాఖ తన అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచినట్లు వెల్లడించింది.

**వందేమాతరం ఎప్పుడు ఆలపించాలి?**

కేంద్ర హోం శాఖ మార్గదర్శకాల ప్రకారం– పౌర పురస్కారాల ప్రదానోత్సవాలు, రాష్ట్రపతి అధికారిక కార్యక్రమాల్లో ఆయన వచ్చే సమయంలో, తిరిగి వెళ్లే సమయాల్లో వందేమాతరం ఆలపించాలి. రాష్ట్రపతి రేడియో (ఆకాశవాణి), టీవీల ద్వారా దేశ ప్రజల్ని ఉద్దేశించి ప్రసంగించే ముందు, ప్రసంగం ముగిసిన తర్వాత కూడా దీనిని వినిపించాల్సి ఉంటుంది. రాష్ట్రాల్లో గవర్నర్, కేంద్ర పాలిత ప్రాంతాల్లో లెఫ్టినెంట్ గవర్నర్లు అధికారిక కార్యక్రమాలకు వచ్చినప్పుడు, తిరిగి వెళ్లేటప్పుడు, ఇంకా పరేడ్‌లో జాతీయ జెండాను తీసుకొచ్చే సందర్భాల్లో జాతీయ గేయం వందేమాతరం వినిపించాలని స్పష్టం చేసింది. వీటితో సహా ఇంకా కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ఆదేశించే ఇతర సందర్భాల్లోనూ జాతీయ గేయాన్ని వాడుకోవచ్చని పేర్కొంది.

**రాష్ట్ర గీతం ఉంటే పాటించాల్సిన క్రమం ఇదే**

కొన్ని రాష్ట్రాల్లో జాతీయ గీతం లేదా జాతీయ గేయంతో పాటు రాష్ట్ర గీతాన్ని కూడా ఆలపించే ఆనవాయితీ ఉందని హోం శాఖ పేర్కొంది. అలాంటి సందర్భాల్లో ముందుగా వందేమాతరం, ఆ తర్వాత జనగణమన ఆలపించాలని స్పష్టం చేసింది. జాతీయ గేయం, జాతీయ గీతానికి సముచిత గౌరవం కల్పించే విధంగా ఈ క్రమాన్ని పాటించాలని సూచించింది. ఈ ఏడాది జనవరి 28న హోం శాఖ జారీ చేసిన మార్గదర్శకాలను కూడా తాజా ఉత్తర్వుల్లో ప్రస్తావించింది. అధికారిక కార్యక్రమాల్లో 3 నిమిషాల 10 సెకన్ల నిడివి గల ఆరు చరణాల అధికారిక రూపంలోని వందేమాతరం ఆలపించాలని పేర్కొంది. జాతీయ గేయం ఆలపించే సమయంలో సభలో ఉన్న ప్రతి ఒక్కరూ అటెన్షన్ పొజిషన్‌లో కచ్చితంగా నిల్చోవాలని స్పష్టం చేసింది.

**వందేమాతరం, జనగణమనకు సమాన హోదా, గౌరవం**

వందేమాతరం ఎప్పుడు పాడాలనే అంశంపై అన్ని సందర్భాలను ఒక జాబితా రూపంలో నిర్దేశించలేమని కేంద్రం పేర్కొంది. కానీ జాతీయ గేయానికి ఇవ్వాల్సిన సముచిత గౌరవాన్ని, క్రమశిక్షణను పాటిస్తూ– ప్రజలు ఎక్కడైనా, సామూహికంగా దీనిని ఆలపించవచ్చని, అందుకు ఎలాంటి ఆంక్షలు లేదా అభ్యంతరాలు లేవని స్పష్టం చేసింది. కేంద్ర ప్రభుత్వం ప్రస్తుతం వందేమాతరం 150వ వార్షికోత్సవాన్ని నిర్వహిస్తున్న నేపథ్యంలోనే ఈ మార్గదర్శకాల్ని మరోసారి గుర్తు చేసింది. 1950 జనవరి 24న రాజ్యాంగ పరిషత్ ఆమోదించిన తీర్మానం ప్రకారం రవీంద్రనాథ్ ఠాగూర్ రాసిన 'జనగణమన' ను భారత జాతీయ గీతంగా గుర్తించింది. అదే తీర్మానంలో భారత స్వాతంత్రోద్యమంలో చారిత్రక పాత్ర పోషించిన బంకిం చంద్ర ఛటర్జీ రాసిన వందేమాతరానికి కూడా జనగణమనతో సమాన గౌరవ హోదా కల్పించాలని నిర్ణయించింది.

# ఇతర దేశాలపై ఆధారపడడాన్ని తగ్గించడమే లక్ష్యం




ఇథనాల్ 20 పెట్రోల్ కారణంగా కొన్ని వాహనాల్లో మైలేజీ 3 నుంచి 5 శాతం తగ్గొచ్చని కేంద్ర పెట్రోలియం మంత్రిత్వ శాఖ వెల్లడించింది. కానీ దీని ప్రభావం కంటే ప్రయోజనాలే ఎక్కువ ఉన్నాయని వివరించింది. ఈ 20 పెట్రోల్‌తో మంచి ఇంజిన్ పనితీరు, మెరుగైన పికప్, తక్కువ కర్బన ఉద్గారాల విడుదల వంటి ఉపయోగాలు ఉన్నాయని తెలిపింది. ఇది అధిక నాణ్యత, సమర్థవంతమైన ఇంధనం అని పేర్కొంది. అనేక సంవత్సరాలుగా శాస్త్రీయ పరీక్షల తర్వాతే దీనిని ప్రవేశపెట్టినట్లు తెలిపింది. ఈ మేరకు పెట్రోల్‌లో ఇథనాల్‌ను కలిపే కార్యక్రమంపై వస్తున్న విమర్శలను తిప్పికొట్టేందుకు 'సందేహాలు– సమాధానాలు' పేరుతో ఒక డాక్యుమెంట్‌ను శుక్రవారం విడుదల చేసింది. పెట్రోల్‌లో ఇథనాల్ కలిపే ప్రక్రియను చాలా వేగంగా అమలు చేశారన్న ఆందోళనలను మంత్రిత్వ శాఖ తోసిపుచ్చింది. సైంటిఫిక్ పరీక్షలు, ఆటోమొబైల్ తయారీదారులతో సంప్రదింపులు, దేశీయంగా ఇథనాల్ ఉత్పత్తి పెంపు చేపట్టిన అనంతరమే దశలవారీగా ఈ20 పెట్రోల్ వినియోగాన్ని తీసుకొచ్చినట్లు వివరించింది. భారత్‌లో ఈ కార్యక్రమం 2001లో పైలట్ ప్రాజెక్టుగా ప్రారంభమైందని, 2006 నాటికి దేశంలోని కొన్ని ప్రాంతాల్లో 5 శాతం బ్లెండింగ్ అమల్లోకి తీసుకొచ్చినట్లు తెలిపింది. 2014లో ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి వచ్చే వరకు 1.5 శాతం ఇథనాల్ బ్లెండింగ్ విధానమే అమల్లో ఉందని చెప్పింది. 2018లో జీవ ఇంధనాలపై జాతీయ విధానాన్ని ప్రవేశపెట్టి ఉత్పత్తిని ప్రభుత్వం వేగవంతం చేసిందని తెలిపింది. ప్రత్యేక ఇథనాల్ ప్లాంట్లు, నిల్వ, లాజిస్టిక్స్‌లో పెట్టుబడుల తర్వాత భారత్ 2022లోనే నిర్దేశిత సమయానికి ముందే 10 శాతం ఇథనాల్ మిశ్రమాన్ని సాధించిందని చెప్పింది. 2025–26 ఇథనాల్ సరఫరా సంవత్సరంలో 20 శాతం మిశ్రమాన్ని చేరుకుందని మంత్రిత్వ శాఖ పేర్కొంది.

**పాత వాహనాలు పాడవుతాయా?**

పాత వాహనాలు పాడవుతాయన్న ఆందోళనలపైనా కేంద్ర పెట్రోలియం మంత్రిత్వ శాఖ స్పందించింది. దేశవ్యాప్తంగా ఙు20ను పెట్రోల్?ను ప్రవేశపెట్టే ముందు ఇంజిన్ మన్నిక, ఇంధన వ్యవస్థలు, మెటీరియల్ అనుకూలత, తుప్పు నిరోధకత, పికప్?, ఉద్గారాలపై విస్తృతమైన పరీక్షలు చేశామని చెప్పింది. ప్రస్తుత పరిస్థితుల్లో ఙు20 వల్ల వాహనంలో తుప్పు, అసాధారణ అరుగుదల లేదా భాగాల జీవితకాలం దెబ్బతినడం వంటి సమస్యలను సర్వీస్ చేసిన వాహనాల్లో తాము ఎదుర్కోలేదని మారుతి సుజుకి, హీరో మోటోకార్ప్‌తో సహా ఆటోమొబైల్ తయారీదారుల నుంచి వచ్చిన ఫీడ్‌బ్యాక్‌ను ప్రస్తావించింది.

**వేర్వేరు పెట్రోల్‌లు సాధ్యం కాదు**

పెట్రోల్ పంపులు శుద్ధమైన పెట్రోల్, ఙు10, ఙు20 వంటి ఇంధన గ్రేడ్‌లను అందించాలన్న డిమాండ్లపైనా కేంద్రం స్పందించింది. దేశవ్యాప్తంగా ఆ స్థాయిలో సప్లయ్ చైన్‌లు నిర్వహించడం వల్ల లాజిస్టిక్ ఖర్చులు పెరుగుతాయని వివరించింది. దీని వల్ల దేశంలో ఉన్న లక్షకుపైగా రిటైల్ ఔట్‌లెట్లకు ఇంధన పంపిణీ ప్రక్రియ సంక్లిష్టంగా మారుతుందని పేర్కొంది.

**ఇతర దేశాలపై ఆధారపడడాన్ని తగ్గించడమే లక్ష్యం**

ఇక ధరల విషయానికొస్తే, రైతులకు మెరుగైన ఆదాయం అందించే ఉద్దేశంతో ఇథనాల్ సేకరణకు ఒక నిర్దిష్ట మొత్తం నిర్ణయించినట్లు కేంద్రం తెలిపింది. అంతర్జాతీయ ముడి చమురు ధరలు తక్కువగా ఉన్నప్పుడు ఈ ధరలు పెట్రోల్ ధరను మించవచ్చని అంచనా వేసింది. అందువల్ల సంప్రదాయ పెట్రోల్ కంటే చౌకేమీ కాదని స్పష్టం చేసింది. ధరలను తగ్గించడం కంటే దిగుమతి చేసుకున్న ముడి చమురుపై భారత్? ఆధారపడటాన్ని తగ్గించడం, ధరల స్థిరత్వాన్ని మెరుగుపరచడం, ఇంధన భద్రతను బలోపేతం చేయడమే దీని ప్రధాన లక్ష్యమని పేర్కొంది.

**ఇప్పటి వరకు రూ.1.97 లక్షల కోట్లు ఆదా**

ఇథనాల్ బ్లెండింగ్ ప్రోగ్రామ్ వల్ల 2014–15 నుంచి రూ.1.97 లక్షల కోట్ల విదేశీ మారకం ఆదా అయ్యిందని కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. సుమారు 316 లక్షల టన్నుల క్రూడాయిల్ దిగుమతుల్ని, 952 లక్షల టన్నుల కర్బన ఉద్గారాలను తగ్గించగలిగామని గణాంకాలను విడుదల చేసింది. 2014–15 నుంచి ఇప్పటి వరకు ఇథనాల్ సప్లయ్ వల్ల రైతులకు రూ.1.66 లక్షల కోట్లు ఆదాయం సమకూరిందని వివరించింది. కాబట్టి ఈ20 పెట్రోల్ గురించి అవాస్తవ సమాచారాన్ని విశ్వసించొద్దని కేంద్రం పౌరులకు సూచించింది.

## ఉక్కపోతతో అల్లాడుతున్న బ్రిటన్

యునైటెడ్ కింగ్‌డమ్ (యూకే)లో ఎండలు మండిపోతున్న వేళ, చల్లదనం కోసం చూస్తున్న ప్రజలే లక్ష్యంగా ఓ భారీ ఆన్‌లైన్ మోసం వెలుగులోకి వచ్చింది. "నాసా మాజీ ఇంజనీర్లు రూపొందించారు", "కేవలం 90 సెకన్లలో గదిని చల్లబరుస్తుంది" వంటి ఆకర్షణీయమైన ప్రకటనలతో ఫేస్‌బుక్, యూట్యూబ్ వంటి సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లలో పోర్టబుల్ ఎయిర్ కండీషనర్ల (ఏసీ) అమ్మకాలు జోరుగా సాగుతున్నాయి. అయితే, ఈ ప్రచారంలో ఎలాంటి నిజం లేదని, ఇదంతా ఓ పెద్ద స్కామ్ అని తేలింది. ఈ వ్యవహారంపై బీబీసీ ప్రచురించిన కథనం ప్రకారం, ఈ పరికరాలు ఏసీలు కావని, కేవలం సాధారణ ఫ్యాన్లు మాత్రమేనని స్పష్టమైంది. ఈ మోసపూరిత ప్రకటనల్లో, చిన్నగా ఉండే ఈ పరికరాలను శక్తివంతమైన ఏసీలుగా చిత్రీకరిస్తున్నారు. సుమారు 70 నుంచి 120 పౌండ్లు (దాదాపు రూ. 7,000 నుంచి రూ. 12,000) ధర పలికే ఈ పరికరాలకు నాసా టెక్నాలజీని జోడించి ప్రచారం చేస్తున్నారు. ప్రత్యేకమైన కూలింగ్ క్యాట్రిడ్జ్‌లు, తక్కువ విద్యుత్ వినియోగం వంటి ఫీచర్లతో వినియోగదారులను తప్పుదోవ పట్టిస్తున్నారు. వీటిని అత్యాధునికంగా చూపించేందుకు, రాగి తీగలు, మెటల్ బాక్సులతో ఉన్నట్టుగా కృత్రిమ మేధ (ఏఐ)తో సృష్టించిన ఫోటోలను వాడుతున్నారు. వాస్తవానికి, ఇవి ఏసీలు కానే కావు. వీటిని "స్వాంప్ కూలర్లు" అని పిలిచే సాధారణ ఎవాపరేటివ్ కూలర్లుగా నిపుణులు తేల్చారు. అంటే, ఒక ఫ్యాన్‌కు తడి అట్ట లేదా స్పాంజ్ లాంటిదాన్ని అమర్చి, దాని ద్వారా గాలిని బయటకు పంపే పరికరాలు. అసలైన ఏసీలలో గదిలోని వేడిని బయటకు పంపేందుకు కంప్రెసర్, ఎగ్జాస్ట్ పైపు ఉంటాయి. కానీ, ఈ నకిలీ పరికరాల్లో అలాంటి వ్యవస్థ ఉండదు. పైగా, ఇవి గదిలోని తేమను మరింత పెంచుతాయి. యూకే వంటి తేమతో కూడిన వాతావరణంలో ఇవి గదిని చల్లబరచకపోగా, మరింత ఉక్కపోతను సృష్టిస్తాయి. "ప్రాపర్ డీఐవై" యూట్యూబర్ స్టువర్ట్ మాథ్యూస్ వీటిని పరీక్షించి, ఇవి "చౌకబారు విడిభాగాలతో, తప్పుడు శాస్త్రీయ సూత్రం ఆధారంగా పనిచేసే పనికిరాని వస్తువులు" అని తేల్చిచెప్పారు. యూకేకు చెందిన అడ్వర్టైజింగ్ స్టాండర్డ్స్ అథారిటీ (ఏఎస్ఏ) కూడా ఈ ప్రకటనలపై వినియోగదారులను హెచ్చరించింది. "నమ్మశక్యం కాని హామీలు, రహస్య ఆవిష్కరణల కథలు, నకిలీ రివ్యూలు" వంటివి కనిపిస్తే అప్రమత్తంగా ఉండాలని సూచించింది. ఇలాంటి ప్రకటనలపై చర్యలు తీసుకుంటున్నప్పటికీ, నేరుగా జరిమానాలు విధించే అధికారం తమకు లేదని ఏఎస్ఏ తెలిపింది. ఏదైనా పరికరం కొనే ముందు, దానిపై స్వతంత్ర రివ్యూలను పరిశీలించడం చాలా ముఖ్యమని నిపుణులు సలహా ఇస్తున్నారు.

## తొక్కిసలాట సమయంలో పోలీసులు నాటకం చూశారు

కరూర్ తొక్కిసలాట ఘటనను అడ్డుపెట్టుకుని అప్పటి అధికార పార్టీ ఙవీఖ రాజకీయ లబ్ధి పొందేందుకు ప్రయత్నించిందని తమిళనాడు సీఎం విజయ్ ఆరోపించారు. ఎన్నికల సమయంలో కరూర్‌లో పర్యటించకుండా అప్పటి ఙవీఖ ప్రభుత్వం అడ్డుకుందని చెప్పారు. కరూర్ తొక్కిసలాటలో బాధితుల కుటుంబసభ్యలకు సీఎం విజయ్ ప్రభుత్వ ఉద్యోగ నియామకపత్రాలు అందజేశారు. 32 కుటుంబాలకు ప్రభుత్వ ఉద్యోగ నియామక పత్రాలను సీఎం ఇచ్చారు. ఈ ఏడాది మే నెలలో తమిళనాడు ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత విజయ్ తొలిసారి కరూర్‌లో పర్యటిస్తున్నారు. తొక్కిసలాట ఘటనలో ప్రాణాలు కోల్పోయిన బాధితుల కుటుంబాలను ఆయన పరామర్శించారు. తొక్కిసలాట ఘటన తనను తీవ్ర ఆవేదనకు గురిచేసిందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఙవీఖతో పాటు కరూర్ పోలీసులపై విజయ్ విమర్శలు గుప్పించారు. ర్యాలీకి జనం పోటెత్తుతున్నప్పుడు సభను రద్దు చేసే పూర్తి అధికారం పోలీసులకు ఉన్నప్పటికీ, వారు ఎలాంటి ముందస్తు సమాచారం ఇవ్వలేదని విజయ్ మండిపడ్డారు. తాను పోలీసులను పూర్తిగా నమ్మానని, కానీ ఇదంతా ఎవరి ఆదేశాలతో జరిగిన నాటకమో చెప్పాలని ఆయన నిలదీశారు. నల్ల దుస్తులు ధరించి సభకు హాజరైన సీఎం విజయ్ తొక్కిసలాటలో మరణించిన చిన్న పిల్లలు, ఇతర బాధితుల జ్ఞాపకార్థం తమ పార్టీ తరఫున ఒక స్మారక చిహ్నాన్ని నిర్మిస్తామని ప్రకటించారు. కరూర్ తొక్కిసలాట బాధ తన జీవితంలో ఏ విజయమూ చెరపలేదని విజయ్ పేర్కొన్నారు. ఎంతోమంది అమాయక పిల్లలు ఈ ప్రమాదంలో చనిపోవడం తనను తీవ్రంగా కలిచివేసిందన్నారు.

"ఒక మనిషి ఉన్నత శిఖరాలను అధిరోహించినా సరే తన జీవితంలో ఎక్కడో ఓ చోట బాధాకరమైన క్షణాలను ఎదుర్కోక తప్పదు. నా రాజకీయ ప్రయాణంలో కరూర్ ఘటన అలాంటిదే. ఆ తొక్కిసలాటలో ఎంతోమంది తల్లులు తమ బిడ్డలను కోల్పోయారు. దీనికి బాధ్యులెవరు? ఆ రోజు ర్యాలీకి రద్దీ ఎక్కువగా ఉందని పోలీసులకు అనిపించినప్పుడు మమ్మల్ని అలర్ట్ చేయాల్సింది. లేదా సమావేశాన్ని రద్దు చేయాల్సింది. వారికి అన్ని హక్కులూ ఉన్నాయి కదా! కానీ, అవేవీ చేయకుండా వారు డ్రామా చూశారు. బహుశా అలా చేయమని వారిపై ఎవరి (నాటి డీఎంకే ప్రభుత్వాన్ని ఉద్దేశిస్తూ) ఒత్తిడైనా ఉండి ఉంటుంది. రద్దీని నియంత్రించగలరని నేను పోలీసులను నమ్మాను. కానీ, నా వల్లే మరణాలు జరిగాయని నాడు నాపై నిందలేశారు. ఘటన తర్వాత నేను పారిపోయానని ప్రత్యర్థులు నాపై బురదజల్లారు. కానీ, నేను పారిపోలేదు. ప్రజలకు సేవ చేసేందుకే రాజకీయాల్లోకి వచ్చా"

**సీఎం పర్యటనలో భద్రతా వైఫల్యం**

ఇదిలా ఉండగా, సీఎం పర్యటనలో భద్రతా వైఫల్యం చోటుచేసుకుంది. భారీ సంఖ్యలో ఉన్న మద్దతుదారుల మధ్య ఒక వ్యక్తి బారికేడ్లను దాటుకుని ముఖ్యమంత్రి కాన్వాయ్ వైపు దూసుకెళ్లాడు. వెంటనే స్పందించిన భద్రతా సిబ్బంది, ఆ వ్యక్తి ముఖ్యమంత్రి వాహనాన్ని చేరుకోకముందే అడ్డుకుని అక్కడి నుంచి తరలించారు. ఆ తర్వాత కాన్వాయ్ ఎటువంటి అంతరాయం లేకుండా తన గమ్యస్థానానికి చేరుకుంది. అటు విజయ్ పర్యటన నేపథ్యంలో కరూర్‌లో అధికారులు కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటు చేశారు. కరూర్ అంతటా భారీగా పోలీసు బలగాల మోహరింపు, ఇనుప బారికేడ్లు ఏర్పాటు చేశారు. ముఖ్యంగా సభకు హాజరయ్యే వారికోసం ప్రత్యేకంగా ు= కోడ్ ఆధారిత ప్రవేశ పాస్‌లు జారీ చేశారు. మరోవైపు ఈ పర్యటనపై ప్రతిపక్షాలు తీవ్ర విమర్శలు గుప్పిస్తున్నాయి. సీఎం కరూర్ పర్యటన కేవలం రాజకీయ ప్రేరేపితమని, ఇది ఈ కేసుపై జరుగుతున్న జదీ× విచారణను ప్రభావితం చేస్తుందని ఆరోపిస్తున్నాయి. తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల సమయంలో గతేడాది సెప్టెంబరులో కరూర్ ఘటన జరిగింది. గతేడాది సెప్టెంబర్ 27న ుఎఖ ర్యాలీలో జరిగిన తొక్కిసలాటలో 41 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన విజయ్, అధికారంలోకి వచ్చిన తర్వాత బాధిత కుటుంబాలకు ప్రభుత్వ ఉద్యోగాలు ఇస్తానని ప్రకటించారు. ఆ మేరకు తాజాగా అర్హులైన వారికి నియామక పత్రాలు అందజేశారు.

## 2030 కామన్వెల్త్ గేమ్స్‌కు ఆతిథ్యం ఇచ్చేందుకు రెడీ

2030లో కామన్వెల్త్ క్రీడలకు భారతదేశం ఆతిథ్యం ఇవ్వనుందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. 2036లో భారత్‌లో ఒలింపిక్స్ నిర్వహించడానికి తాము తీవ్రంగా శ్రమిస్తున్నామని మోదీ స్పష్టం చేశారు. ఈ ప్రపంచ స్థాయి ఈవెంట్‌లను నిర్వహించడానికి క్రీడా మౌలిక సదుపాయాలను భారీ స్థాయిలో అభివృద్ధి చేయనున్నట్లు ఆయన తెలిపారు. 2032లో బ్రిస్బేన్ ఒలింపిక్స్‌కు ఆతిథ్యం ఇవ్వనుంది. చెన్నైలో బిగ్ బాష్ లీగ్ మ్యాచ్ జరగనుండటం తనకు చాలా సంతోషంగా ఉందన్నారు. ఏ క్రీడా లీగ్‌కైనా, భారతదేశంలో ఒక ఈవెంట్‌ను నిర్వహించడం విస్తృతమైన గుర్తింపు లభిస్తాయని చెప్పారు. ఆస్ట్రేలియా పర్యటనలో ఉన్న మోదీ, మెల్‌బోర్న్ క్రికెట్ గ్రౌండ్ సందర్శించారు. అనంతరం ఆయన ఈ మేరకు మాట్లాడారు.

**యువ క్రికెటర్లతో ముచ్చటించిన మోదీ**

చరిత్రాత్మక క్రీడా వేదికను సందర్శించిన సందర్భంగా ప్రధాని మోదీ, యువ క్రికెటర్ల జెర్సీలపై సంతకాలు చేశారు. అనంతరం, క్రీడా ప్రతిభావంతులతో ముచ్చటించారు. ఆస్ట్రేలియా అధికారిక చిహ్నమైన "రూబీ ది రూ"తో ఫొటోలు దిగుతూ సరదాగా గడిపారు. ఈ కార్యక్రమానికి క్రికెట్ శోభను మరింత పెంచుతూ, ఆస్ట్రేలియా పురుషుల క్రికెట్ జట్టు దిగ్గజ మాజీ కెప్టెన్ స్టీవ్ వా స్టేడియంలో మోదీని కలిశారు. "వీజ+లోకి అడుగుపెట్టగానే ఏ భారతీయుడికైనా ఒకేసారి రెండు భావోద్వేగాలు కలుగుతాయి. మొదటిది, భారత్–ఆస్ట్రేలియా మ్యాచ్ ఉత్సాహం. రెండోది, మన రెండు దేశాల్లో క్రికెట్ కేవలం ఒక క్రీడ మాత్రమే కాదని, అది ఒక ఉమ్మడి అభిరుచి అనే వాస్తవం" అని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఇక, స్టేడియం పర్యటనకు ముందు ఆస్ట్రేలియా ప్రతిపక్ష నేత అంగస్ టేలర్‌తో మోదీ సమావేశమయ్యారు. ఇరుదేశాల ద్వైపాక్షిక సంబంధాలపై ఇరువురు నేతలల విస్తృత చర్చలు జరిపారు. భారత్–ఆస్ట్రేలియా సంబంధాలు బలపడుతున్న తీరు, భవిష్యత్తు అవకాశాలపై తామిద్దరం ఆసక్తికరమైన చర్చలు జరిపినట్లు మోదీ తెలిపారు.

# రాష్ట్రంలో తాండవిస్తున్న కరవు



-మొదటిపేజీ తరువాయి
మీటర్ల సగటు వర్షపాతం నమోదు కావాల్సి ఉంది. కానీ 156.7 మిల్లీ మీటర్ల వర్షం మాత్రమే కురిసింది. రాష్ట్ర వ్యాప్తంగా 14 జిల్లాల్లో మాత్రమే సాధారణ వర్షపాతం నమోదైంది. మిగిలిన 19 జిల్లాల్లో లోటు వర్షపాతమే కురిసినట్లు ప్రభుత్వ గణాంకాలు చెబుతున్నాయి.
ప్రధాన నదులైన కృష్ణా, గోదావరి పరీవాహక ప్రాంతాల్లోని జలాశయాల్లో రాష్ట్రానికి ప్రస్తుతం 31.53 శాతం మాత్రమే నీటి వాటా ఉన్నట్లు పేర్కొంది. ఈ అంశాలపై భారత వాతావరణ శాఖ, టీజీడీపీఎస్?తో పాటు పలు ప్రభుత్వ శాఖలు రాష్ట్ర ప్రభుత్వానికి గురువారం పలు కీలక నివేదికలు అందించాయి.

### ప్రధాన నదుల బేసిన్‌లు వెలవెల

ఎల్‌నినో కారణంగా రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితులు తీవ్రంగా నెలకొంటున్నాయి. పశ్చిమ కనుమల్లో కురుస్తున వర్షాల కారణంగా కర్ణాటకలోని కృష్ణా బేసిన్?లో ఉన్న ఆలమట్టి మినహా ప్రస్తుతం మన రాష్ట్రంలోని గోదావరి, కృష్ణా పరీవాహక ప్రాంతాల్లోని ప్రధాన జలాశయాలకు నీటి ప్రవాహాలు రావడం లేదు. దీంతో ఆయా జలాశయాల్లోని నీటి మట్టాలు అడుగంటి, ఆందోళన కలిగిస్తున్నాయి. ప్రధానంగా గోదావరి బేసిన్? నీరు లేక వెలవెలబోతోంది. ఉప నదులు, వాగుల్లో కూడా ప్రవాహాల జాడ లేదు. 80 శాతం చెరువులూ అడుగంటినట్లు నివేదికలు వెల్లడిస్తున్నాయి.

### కృష్ణా బేసిన్‌లో గతేడాదితో పోలిస్తే

కృష్ణా పరీవాహక ప్రాంతంలోని జలాశయాల్లో గతేడాదితో పోలిస్తే గణనీయంగా నీటి నిల్వలు తగ్గిపోయాయి. ఆలమట్టి నుంచి పులిచింతల ప్రాజెక్ట్ వరకు 973.68 టీఎంసీల నిల్వ సామర్థ్యం కాగా, ఇప్పుడు 378.17లు మాత్రమే నిల్వ ఉంది. ఇదే సమయానికి గత సంవత్సరం 712.80 టీఎంసీల నీటి నిల్వ ఉంది. తెలంగాణ ప్రాంత పరిధిని పరిగణించి తుంగభద్ర, జూరాల, శ్రీశైలం, నాగార్జునసాగర్?లను తీసుకుంటే, వీటన్నింటి పూర్తి నిల్వ సామర్థ్యం 643.31 టీఎంసీలు. ఇందులో గతేడాది 460.54 టీఎంసీలు నిల్వ ఉండగా, ప్రస్తుతం కేవలం 199.58 టీఎంసీలు మాత్రమే నిల్వ ఉంది.
గోదావరి బేసిన్‌లో ప్రస్తుత నీటి నిల్వలు
గోదావరి పరీవాహక ప్రాంతంలో ఎగువలో ఉన్న మహారాష్ట్ర నుంచి దిగువన ఉన్న జలాశయాల వరకు 307.40 టీఎంసీల నిల్వ సామర్థ్యం ఉంది. ఇందులో గతేడాది 140.94 టీఎంసీలుండగా, ప్రస్తుతం 96.41 టీఎంసీలు మాత్రమే నిల్వ ఉంది. తెలంగాణ పరిధిలోని నిజాంసాగర్, సింగూరు, శ్రీరాంసాగర్, అప్పర్?, మిడ్ మానేరులు, ఎల్లంపల్లి, కడెం ప్రాజెక్టుల్లో ప్రస్తుతం 48.11 టీఎంసీల నిల్వలుండగా, కిందటి ఏడాది 66.45 టీఎంసీల నీరుంది.

### వచ్చే నెలలోనూ తక్కువే!

కృష్ణా బేసిన్‌లోని కొంత ప్రాంతంలో ఈ నెల రెండు, మూడు వారాల వరకు సాధారణం కన్నా తక్కువ వర్షాలు కురవొచ్చని ఐఎండీ నివేదించింది. గోదావరి పరీవాహకంలోని చాలా ప్రాంతాల్లో లోటు వర్షపాతమే నమోదు కావొచ్చని పేర్కొంది. చివరి వారంలో స్వల్పంగా వర్షించే అవకాశం ఉన్నా, మొత్తంగా 36 శాతం లోటు వర్షపాతమే నమోదు కావొచ్చని తెలిపింది. వచ్చే నెలలో కృష్ణా బేసిన్?లో సాధారణం కన్నా ఎక్కువగా, గోదావరి పరీవాహకంలో సాధారణ స్థాయిలో వానలు కురిసే అవకాశముంది. అయినా ఆగస్టులోనూ 14 శాతం లోటు వర్షపాతమే నమోదు కావొచ్చని చెప్పింది.

### ఈ నెలల్లో ఉపశమనం

సెప్టెంబర్, అక్టోబర్‌లలో రెండు ప్రధాన నదుల పరీవాహక ప్రాంతంలో సాధారణం కన్నా లోటు వర్షపాతమే ఉంటుంది. సెప్టెంబర్‌లో 42 శాతం ఉంటే, అక్టోబర్?లో 56 శాతం లోటు వర్షపాతం ఉండొచ్చని అంచనా. నవంబర్? నుంచి జనవరి మధ్యలో రెండు బేసిన్లలో సాధారణ స్థాయి మేరకు వర్షించవచ్చు. నవంబరులో 9 జిల్లాలు మినహా రాష్ట్రవ్యాప్తంగా కొద్ది మేరకు ఉపశమనం కలిగించవచ్చు. ఈ సమయంలో సగటు వర్షపాతం 2 శాతం ఎక్కువగా నమోదు కావొచ్చు.

# రెండు చోట్ల ఓటు ఉంటే ఏడాది జైలు

-మొదటిపేజీ తరువాయి
ఓటర్ నమోదు కార్యక్రమం ఉంటుంది. కొత్త ఓటర్ నమోదు చేసుకుంటే నెల రోజుల్లో ఈసీఐ ఇస్తుంది. ఓటు ఉండి.. ఎన్యూమరేషన్ ఫామ్ రాకపోతే బీఎల్‌వోను సంప్రదించాలి. తెలంగాణలో తప్పుడు వివరాలు ఉన్న ఓటర్లు అనామలీస్ 89 లక్షలు ఈసీఐ గుర్తించింది. త్వరలో అక్షర దోషాలు ఉన్న అనామలీస్ ఓటర్లకు ఎలక్షన్ కమిషన్ నోటీసులు ఇస్తుంది" అని సుదర్శన్‌రెడ్డి పేర్కొన్నారు.
రైట్ టు ఇన్ఫర్మేషన్ అనేది ప్రతీ ఒక్కరికీ ముఖ్యమైనది. ఓటర్ సవరణ నిరంతరం జరిగే ప్రక్రియ. ఎన్నికలకు ముందు జరిగే స్పెషల్ సమ్మరి రివిజన్ జరిగేది. ఇప్పుడు స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ జరుగుతుంది. ఓటర్ ప్రక్షాళన చేయాలని ఈసీఐ నిర్ణయం తీసుకుంది. 'సర్ ప్రక్రియ రెండు భాగాలుగా జరుగుతుంది. 'సర్' ప్రక్రియ పూర్తయ్యాక రెండు చోట్ల ఓటు ఉంటే ఏడాది జైలు శిక్ష పడుతుంది. డీఎస్‌ఏ సాఫ్ట్‌వేర్ ద్వారా దేశ వ్యాప్తంగా రెండు ఓట్లపై ప్రక్షాళన చేస్తారు. 2002 డేటా లేకపోతే ఆ ఓటర్లకు నోటీసులు ఇచ్చి ప్రత్యేక సర్వే




జరుగుతుంది. ఏజెన్సీ ఏరియాల్లో 59 శాతం ఫామ్స్ నింపి తిరిగి ఇచ్చారు. ఓల్డ్ సిటీలోని 7 నియోజకవర్గంలో ఫామ్స్ అందాయి. డిజిటలైజేషన్ జరుగుతుంది. ఓటు లేకపోతే సంక్షేమ పథకాలు ఇస్తారా? లేదా? ప్రభుత్వం నిర్ణయం" అని సుదర్శన్‌రెడ్డి చెప్పారు.

### కేంద్ర ఎన్నికల సంఘం వీడియో కాన్ఫరెన్స్

'సర్' 2026 పురోగతిపై కేంద్ర ఎన్నికల సంఘం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించింది. సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ డా. పవన్ కుమార్ శర్మ అధ్యక్షతన సమీక్ష జరిగింది. తెలంగాణ నుంచి పాల్గొన్న సీఈవో సుదర్శన్ రెడ్డి, డీఈవోలు, ఎలక్టోరల్ రోల్ పరిశీలకులు హాజరయ్యారు. ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ, సేకరణ, డిజిటైజేషన్ వేగవంతం చేయాలని కేంద్రం ఈసీఐ ఆదేశించింది. హైదరాబాద్‌లో డిజిటైజేషన్ ప్రక్రియ వేగవంతం చేయాలని ఆదేశాలిచ్చింది.
రంగారెడ్డి, మేడ్చల్--మల్కాజిగిరి జిల్లాల్లో డిజిటైజేషన్‌పై ప్రత్యేక ఫోకస్ పెట్టాలన్న కేంద్ర ఎన్నికల సంఘం.. సంగారెడ్డి, వికారాబాద్ జిల్లాల్లోనూ ప్రక్రియ వేగవంతం చేయాలని పేర్కొంది. రోజువారీ డిజిటైజేషన్ లక్ష్యాలను తప్పనిసరిగా సాధించాలని డీఈవోలకు ఆదేశాలు జారీ చేసింది. బెస్ట్ ప్రాక్టీసెస్‌ను ఇతర జిల్లాలు అమలు చేయాలని ఎన్నికల సంఘం సూచించింది. రాష్ట్రవ్యాప్తంగా రోజువారీ లక్ష్యాలను నిశితంగా పర్యవేక్షించాలని తెలంగాణ సీఈవోను ఆదేశించింది.

# మత్స్య రంగం బలోపేతంపై సర్కారు ప్రత్యేక దృష్టి

-మొదటిపేజీ తరువాయి
13 ఎకరాల విస్తీర్ణంలో రూ.50 కోట్ల వ్యయంతో అత్యాధునిక హంగులతో కూడిన ఈ మార్కెట్ నిర్మాణం పనులకు పశు సంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి శంఖుస్థాపన చేశారు. 2027 ఆగస్టు వరకు ఎగుమతి ఆధారిత అత్యాధునిక ఫిష్ మార్కెట్ పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్న దృష్ట్యా ప్రత్యక్షంగా పరోక్షంగా ఐదు వేల మంది ఉపాధి కలుగనుంది.

### 13 ఎకరాల విస్తీర్ణంలో

తెలంగాణ మత్స్య రంగానికి సరికొత్త గుర్తింపు లభించనుంది. హైదరాబాద్ శివారు కోహెడలో దేశంలోనే మొట్టమొదటిసారిగా మంచి నీటి చేపల అంతర్జాతీయ ఎగుమతుల కేంద్రం ఏర్పాటు కానుంది. మోదీ సర్కారు ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన కింద ఈ మెగా ప్రాజెక్టు మంజూరైన నేపథ్యంలో జాతీయ మత్స్యకార దినోత్సవం పురస్కరించుకుని కోహెడలో పశుసంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి చేతుల మీదుగా పునాదిరాయి పడింది. బాహ్య వలయ రహదారి పక్క 13 ఎకరాల విస్తీర్ణంలో రూ.50 కోట్ల వ్యయంతో నిర్మించనున్న ఈ ఎగుమతి ఆధారిత అంతర్జాతీయ చేపల మార్కెట్ నిర్మాణం పనులకు శంఖుస్థాపన చేశారు.

### దేశంలోనే తొలిసారి

ప్రతిష్టాత్మక ఈ ప్రాజెక్టు నిర్మాణం సంబంధించి కేంద్రం 60 శాతం, రాష్ట్రం 40 శాతం నిధులు భరించనున్నాయి. దేశంలో ఇప్పటి వరకు కేవలం సముద్రతీర ప్రాంతాల నుంచే సముద్ర చేపల ఎగుమతుల కేంద్రాలు నడుస్తున్నాయి. అయితే మంచి నీటి చేపల ఎగుమతుల కోసం ప్రత్యేక కేంద్రం ఏర్పాటు చేస్తుండటం దేశంలోనే ఇదే తొలిసారి. నగర శివారు కోహెడలో అంతర్జాతీయ నాణ్యతా ప్రమాణాలతో కూడిన అత్యాధునిక ఎగుమతి ఆధారిత చేపల మార్కెట్ ఏర్పాటు కానుండటం పట్ల ఈ ప్రాంతాల్లో మంచి హర్షాతిరేకాలు వ్యక్తమవుతోన్నాయి.

### దేశంలోనే అగ్రస్థానంలో తెలంగాణ

మంచినీటి వనరుల ద్వారా చేపల ఉత్పత్తిని సాధించడంలో తెలంగాణ ఇప్పటికే దేశంలోనే అగ్రస్థానంలో కొనసాగుతోంది. గత సంవత్సరం రూ.8 వేల కోట్లు విలువైన



4.20 లక్షల టన్నులు పైగా మంచి నీటి చేపలు, రూ.1000 కోట్ల రూపాయల విలువైన 15 వేల టన్నుల మంచి నీటి రొయ్యల ఉత్పత్తి రికార్డు స్థాయిలో జరిగింది. అయితే రాష్ట్రంలో ఉత్పత్తి అవుతున్న ఈ మంచి నీటి చేపల్లో 42 శాతం మాత్రమే స్థానికంగా వినియోగం అవుతుండగా కేవలం 6 శాతం మాత్రమే ఇతర రాష్ట్రాలు, గల్ఫ్ దేశాలకు ఎగుమతి అవుతున్నాయి. మిగిలిన నిల్వలు సరైన మార్కెటింగ్, రవాణా సౌకర్యాలు లేక నిరుపయోగంగా మారుతున్నాయి.

### రెండేళ్ల క్రితమే మంజూరు

ఈ ఆర్థిక పరమైన గణాంకాలు, అవకాశాలను నిశితంగా పరిశీలించిన కేంద్ర ప్రభుత్వం రెండేళ్ల క్రితమే ఈ అంతర్జాతీయ ఎగుమతుల కేంద్రం మంజూరు చేసినట్లు కేంద్ర మత్స్య, పశుసంవర్ధక మంత్రిత్వ శాఖ మంత్రి రాజీవ్ రంజన్ సింగ్ వెల్లడించిన విషయం విదితమే. గత నెలలో కోహెడలో అంతర్జాతీయ పండ్ల మార్కెట్ నిర్మాణానికి సీఎం పునాది వేయడం సంతోషంగా ఉందని ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. "సమాజంలో ముదిరాజుల సంఖ్య చాలా పెద్దది. వారికి, చేపపిల్లలు, గొర్రెపిల్లల్ని ఇచ్చినంత మాత్రాన బాగుపడురు. వారి వృత్తికి అనుగుణంగా కావాల్సిన సదుపాయాలు పొందే విధంగా చేస్తేనే వారి జీవితాల్లో వెలుగు కనిపిస్తుంది. ఇది ఇంటిగ్రేటెడ్? మార్కెట్?. మనదేశంలో ఎక్కడా లేని విధంగా ఈ ప్రాజెక్టును అభివృద్ధి చేయనున్నాం. మత్స్యకార వృత్తి చేపట్టిన వారందరి అభివృద్ధే దీని ధ్యేయం"

### అంతర్జాతీయ ప్రమాణాలతో

ఈ అంతర్జాతీయ చేపల ఎగుమతి కేంద్రం నిర్మాణానికి సంబంధించి చెన్నైకు చెందిన ఒక ప్రముఖ కన్సల్టెన్సీ కంపెనీ ఆధ్వర్యంలో సమగ్ర ప్రాజెక్టు నివేదిక రూపొందించింది. అంతర్జాతీయ నాణ్యతా, సాంకేతిక ప్రమాణాలతో కూడిన అధునాతన పరిపాలన భవనం, మత్స్యకారుల శిక్షణ కేంద్రం, అతిథి గృహం, హోటల్, అత్యాధునిక శీతల గిడ్డంగులు, చేపల శుద్ధి యూనిట్లు, రవాణా ప్రాంగణాలు, సిబ్బంది నివాస గృహాలు కూడా నిర్మించనున్నారు.

### జాతీయ, అంతర్జాతీయ వ్యాపారులు ఒకే చోట

ప్రత్యేకించి వివిధ సాంకేతిక సంస్థలు, అధునాతన చేపల పరిశోధన కేంద్రాలు, అంతర్జాతీయ ఎగుమతులకు తక్షణ అనుమతులు ఇచ్చే అపెడా, కస్టమ్స్ క్లియరెన్స్ కేంద్రాలు కూడా ఇక్కడే ఒకే ఛత్రం కింద ఏర్పాటు కానున్నాయి. దాదాపు రెండు వేల మంది పైగా జాతీయ, అంతర్జాతీయ వ్యాపారులు ఒకే చోట క్రయ, విక్రయాలతో ఏటా 500 కోట్ల రూపాయలు పైగా లావాదేవీలు జరిపేలా ఈభారీ టోకు మార్కెట్ ఈ ప్రాంగణంలో అందుబాటులోకి రానుంది. రాష్ట్రంలో మత్స్యకార కుటుంబాల అభ్యున్నతికి ప్రభుత్వం తీసుకుంటన్న చర్యలకు మనం మద్ధతివ్వాలని పశు సంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి సూచించారు.
"ఈ ప్రాంతం నుంచి సుమారు 9 దేశాలకు, ప్రపంచ మార్కెట్?ను తలదన్నే విధంగా మంచి నీటి చేపల ఉత్పత్తిలో అగ్రగామిగా ఉన్నాం. వీటి ఉత్పత్తిలో రాష్ట్రాన్ని బ్రాండ్?గా చేయడానికి సర్కార్? యోచిస్తోంది. దీని ద్వారా ఆర్థిక వనరులు పెరుగుతాయి. రూ. 50 కోట్లతో నిర్మిస్తున్న ఈ ప్రాజెక్టును భవిష్యత్తులో మరింతగా అభివృద్ధి చేసి మత్స్య రంగంలో రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలిపేలా కృషి చేస్తాం" – వాకిటి శ్రీహరి, పశుసంవర్ధక, మత్స్య శాఖ మంత్రి

### ఆలోగా పూర్తి

2027 ఆగస్టు నాటికి ఈ అంతర్జాతీయ చేపల కేంద్రం నిర్మాణ పనులన్నింటినీ పూర్తి చేయాలన్నది లక్ష్యం. లోడింగ్, అన్‌లోడింగ్, ప్రాసెసింగ్, ప్యాకేంగ్, ఇతర అనుబంధ విభాగాలు అందుబాటులో రానున్న ఈ ప్రాజెక్టు నిర్మాణ బాధ్యతలు వైద్యారోగ్య, మౌలిక సదుపాయాల సంస్థ చేపట్టనుంది.

## మళ్లీ మాదే అధికారం

-మొదటిపేజీ తరువాయి
చేస్తామని, కేసీఆర్ కుటుంబాన్ని మళ్లీ ఓడించే వరకు విశ్రమించనని స్పష్టం చేశారు. ఖమ్మం జిల్లా చింతకాని మండలం జగన్నాథపురంలో రైతు ఆశీర్వాద సభలో పాల్గొన్న ముఖ్యమంత్రి, రైతు భరోసా నిధులను విడుదల చేసిన అనంతరం మాట్లాడారు. సభకు వచ్చిన ప్రజలను చూస్తుంటే తన గుండె పులకిస్తోందన్న సీఎం, రాజకీయంగా తనకు పాలమూరు ప్రాణమని, తన రాజకీయ ఎదుగుదలలో ఖమ్మం గుండెకాయగా పని చేసిందని తెలిపారు. గత ఎన్నికల సమయంలో కేసీఆర్ మాయమాటలు, మూటలతో ఎన్నికలకు వస్తున్నారని, వారిని ఎలా ఎదుర్కోగలరని కొందరు తనను ప్రశ్నించారని గుర్తు చేశారు. వాళ్లు ఎలా వచ్చినా కాంగ్రెస్ 65 సీట్లు గెలుస్తుందని ఆనాడే చెప్పానని, ఎన్నికల్లో తమ పార్టీకి 64 సీట్లు వచ్చాయని స్పష్టం చేశారు. ఉప ఎన్నికల్లో మరో రెండు సీట్లు వచ్చాయన్నారు.

### పాపాల భైరవుడిని ఫామ్‌హౌస్‌కు పరిమితం చేశాం

బీఆర్ఎస్‌కు లోక్‌సభ ఎన్నికల్లో సున్నా సీట్లు వస్తాయని చేవెళ్ల సభలో చెప్పానని, చేవెళ్ల సభలో చెప్పినట్లే బీఆర్ఎస్‌కు గుండు సున్నా సీట్లు వచ్చాయని తెలిపారు. అన్ని ఎన్నికల్లోనూ తాను చెప్పినట్లుగానే ప్రజలు తీర్పు ఇచ్చారన్న ఆయన, అన్ని ఎన్నికల్లో ఓడించి పాపాల భైరవుడిని ఫామ్‌హౌస్‌కు పరిమితం చేశామని అన్నారు. కౌరవ వంశాన్ని (కల్వకుంట్ల కుటుంబం) తెలంగాణ గడ్డ మీద నుంచి తొలగిస్తామని, కల్వకుంట్ల కుటుంబాన్ని రాజకీయంగా అణగ దొక్కేవరకు విశ్రాంతి తీసుకోనని స్పష్టం చేశారు.
వచ్చే పార్లమెంట్ సమావేశాల్లో డీ లిమిటేషన్ బిల్లు ఆమోదించుకునేందుకు బీజేపీ ప్రయత్నిస్తోంది. వచ్చే శాసనసభ ఎన్నికలు 2028 డిసెంబర్‌లో జరగవు. 2029 మే, జూన్‌లో జరుగుతాయి. అసెంబ్లీ సీట్లు 119 నుంచి 182కు, ఎంపీ సీట్లు 17 నుంచి 26కు పెరుగుతాయి. వచ్చే ఎన్నికల్లో 117 సీట్లు గెలిచి మళ్లీ అధికారంలోకి వస్తాం. 117 సీట్లు గెలుస్తామని భద్రాచలం రాముడి మీద ఆన. – రేవంత్? రెడ్డి ముఖ్యమంత్రి
కల్వకుంట్ల కుటుంబంలోనే కుట్రలు, కుతంత్రాలు
నాడు వరి వేస్తే ఉరే అని కేసీఆర్ అన్నారని, నేడు వరి వస్తే కొనుగోలు చేసి బోనస్ ఇస్తున్నామని రేవంత్? రెడ్డి అన్నారు. రైతును రాజు చేయాలని మంత్రి తుమ్మల ప్రయత్నిస్తున్నారని, ప్రభుత్వం వచ్చిన రెండున్నరేళ్లలో రైతులకు రూ.1.70 లక్షల కోట్లు ఖర్చు పెట్టామని పేర్కొన్నారు. కాంగ్రెస్ వస్తే కరెంట్ ఉండదని అసత్యాలు చెప్పారని, కేసీఆర్ ఇప్పుడు కరెంట్ తీగలు పట్టుకో కాకిలా మాడిపోతావని ఎద్దేవా చేశారు. ఉచిత కరెంట్ కాంగ్రెస్ పేటెంట్ రైట్ అని వెల్లడించారు. రైతుల కళ్లలో ఆనందం చూడటమే తమ లక్ష్యమని, కల్వకుంట్ల కుటుంబంలోనే కుట్రలు, కుతంత్రాలు ఉన్నాయని, వారి కుటుంబంలో ఒకరిని చూస్తే ఒకరికి నచ్చదని విమర్శించారు.

### భద్రాచలం రాముడు మునగాలా

మేడిగడ్డలో నీళ్లు నింపాలని బీఆర్ఎస్ నేతలు చెబుతున్నారని, ఒకవేళ మేడిగడ్డలో నీళ్లు నింపితే భద్రాచలం మునుగుతుందని ముఖ్యమంత్రి తెలిపారు. రాజకీయాల కోసం భద్రాచలం రాముడు మునగాలా? అని ప్రశ్నించారు. హరీశ్‌రావు బీజేపీ నేతలతో రాత్రి మంతనాలు చేస్తున్నారని ఆరోపించిన సీఎం, బీజేపీతో మంతనాలు చేయట్లేదని హరీశ్‌రావు ప్రమాణం చేస్తారా? అని సవాల్? విసిరారు. తాటిచెట్టంత పెరిగిన ఆయనకు బుర్రలో గుజ్జు లేదని ఎద్దేవా చేశారు. "బీఆర్ఎస్‌ను బీజేపీలో విలీనం చేస్తారని ఆయన చెల్లెలే చెబుతున్నారు. ఆంధ్రా కాంట్రాక్టర్ల నుంచి ఆయన డబ్బులు తీసుకున్నారని చెల్లెలే చెప్పారు. ప్రజలకు ఉపయోగపడే ఏ పథకాన్ని రద్దు చేయలేదు. నిరుద్యోగుల కలను కేసీఆర్ నెరవేర్చలేదు. మా ప్రభుత్వం వచ్చిన ఏడాదిలోనే 67 వేల ఉద్యోగాలు భర్తీ చేశాం. ఆడబిడ్డలకు చీరల పంపిణీ చేసేందుకూ వాళ్లు కమీషన్లు తీసుకున్నారు. రాష్ట్రం అప్పుల ఊబిలో ఉన్నా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాం. భట్టి కోరిక మేరకు మధిరకు ఇంజినీరింగ్ కాలేజీ మంజూరు చేస్తున్నా. 20 ఎంపీ సీట్లు గెలిచి కాంగ్రెస్ అధిష్ఠానానికి బహుమతి ఇస్తాం. 5 లక్షల మందితో త్వరలో రాహుల్‌గాంధీతో ఖమ్మంలో సభ పెడతాం" – రేవంత్ రెడ్డి

## ముత్తూట్ ఫైనాన్స్‌లో భారీ మోసం..

హైదరాబాద్‌లోని కేపీహెచ్‌బీ కాలనీలో గల ప్రముఖ నాన్–బ్యాంకింగ్ ఫైనాన్స్ సంస్థ 'ముత్తూట్ ఫైనాన్స్' బ్రాంచ్‌లో భారీ మోసం వెలుగుచూసింది. ఖాతాదారులు తాకట్టు పెట్టిన బంగారు ఆభరణాలను బ్రాంచ్ మేనేజర్ దుర్వినియోగం చేశారని, తమను ఆర్థికంగా నష్టపరిచారని బాధితులు ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేశారు. కేపీహెచ్‌బీ ఫేజ్–6 బ్రాంచ్ మేనేజర్ ప్రియాంక రెడ్డి ఈ మోసానికి సూత్రధారి అని ఆరోపణలు వస్తున్నాయి. సుమారు 50 పైసల తక్కువ వడ్డీకే రుణాలు ఇస్తామని కస్టమర్లను నమ్మించి, వారి నుంచి బంగారాన్ని డిపాజిట్ చేయించుకున్నారు. అనంతరం ఆ తర్వాత ఆ బంగారాన్ని తనకు సంబంధమున్న మరో ఫైనాన్స్ సంస్థలో తాకట్టు పెట్టి, ఆ నిధులను తన వ్యక్తిగత ఖాతాలకు మళ్లించుకున్నట్లు అధికారులు ప్రాథమికంగా గుర్తించారు. అక్రమ లావాదేవీల నిర్వహణ కోసం కస్టమర్ల ఫోన్లకు వచ్చే ఓటీపీలను సైతం ఆమె మాయమాటలతో సేకరించినట్లు తెలిసింది. గురువారం ఓ వృద్ధుడు తాను తీసుకున్న రుణాన్ని పూర్తిగా చెల్లించి, తన బంగారు ఆభరణాలను తిరిగి ఇవ్వాలని కోరడంతో ఈ వ్యవహారం బయటపడింది. ఆ సమయంలో మేనేజర్ పొంతన లేని సమాధానాలు చెప్పడంతో అనుమానం వచ్చిన మిగతా బాధితులు సైతం ఆమెను నిలదీశారు. తాము మోసపోయామని గ్రహించిన బాధితులంతా కలిసి కేపీహెచ్‌బీ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు కేపీహెచ్‌బీ ఎస్‌హెచ్‌ఓ రాజశేఖర్ రెడ్డి తెలిపారు. సంస్థలో సమగ్ర ఆడిట్ నిర్వహిస్తేనే మోసం విలువపై స్పష్టత వస్తుందని, ఇది కోట్లలో ఉండే అవకాశం ఉందని పోలీసులు అంచనా వేస్తున్నారు. ఈ ఘటనతో ముత్తూట్ ఫైనాన్స్‌లో బంగారం తాకట్టు పెట్టిన ఖాతాదారుల్లో తీవ్ర ఆందోళన నెలకొంది.

## తెలంగాణ జనసేనలో కొత్త జోష్..

## పవన్ సమక్షంలో పార్టీలోకి భారీగా చేరికలు

**తెలంగాణ జనసేనలోకి పలువురు ప్రముఖుల చేరిక**
**పవన్ కల్యాణ్ సమక్షంలో పార్టీ కండువా కప్పుకున్న నేతలు**
**పార్టీలో చేరిన తెలంగాణ యూనివర్సిటీ మాజీ వీసీ ప్రొఫెసర్ రవీందర్**



తెలంగాణలో పార్టీ బలోపేతం దిశగా జనసేన పార్టీ కీలక అడుగులు వేస్తోంది. శుక్రవారం హైదరాబాద్‌లో రాజకీయ, విద్య, కార్మిక రంగాలకు చెందిన పలువురు ప్రముఖులు జనసేన పార్టీలో చేరారు. పార్టీ అధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. జనసేనలో చేరిన వారిలో తెలంగాణ యూనివర్సిటీ మాజీ వైస్–ఛాన్సలర్, ఉస్మానియా యూనివర్సిటీ ఫిజిక్స్ ప్రొఫెసర్ డి. రవీందర్ ముఖ్యులు. వీరితో పాటు ప్రజారాజ్యం పార్టీ మాజీ నేత, నిజామాబాద్‌కు చెందిన మీసాల శ్రీనివాస్ రావు, ట్రేడ్ యూనియన్ నేత దేవరకొండ రామ్మోహన్ రావు, హైకోర్టు న్యాయవాది మైదంశెట్టి రవివర్మ, బీసీ సంక్షేమ సంఘం నాయకుడు బి. రవీందర్ గౌడ్ తదితరులు పార్టీలో చేరారు. వీరితో పాటు వివిధ కార్మిక సంఘాల నాయకులు బత్తిని సత్యనారాయణ గౌడ్, ఆరే మహేందర్, వైద్య రంగ నిపుణులు డాక్టర్ బండారు రాజ్‌కుమార్, డాక్టర్ ఎడ్ల సాయి కృష్ణప్రియ కూడా జనసేనలో చేరారు. పవన్ కల్యాణ్ నాయకత్వం, పార్టీ సిద్ధాంతాల పట్ల ఆకర్షితులమై పార్టీలో చేరినట్లు వారు ఈ సందర్భంగా వెల్లడించారు. త్వరలో జరగనున్న జీహెచ్‌ఎంసీ ఎన్నికలతో పాటు, 2028 తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లోనూ జనసేన పోటీ చేస్తుందని పవన్ కల్యాణ్ ఇప్పటికే స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలోనే క్షేత్రస్థాయిలో పార్టీని పటిష్ఠం చేసే వ్యూహంలో భాగంగా ఈ చేరికలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. ఈ కార్యక్రమంలో జనసేన ఉపాధ్యక్షుడు బి. మహేందర్ రెడ్డి, పార్టీ ప్రధాన కార్యదర్శి తాళ్లూరి రామ్, తెలంగాణ ఇన్‌చార్జ్ నేమూరి శంకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## సంపాదకీయం

# జలవివాదాలకు చెక్

దశాబ్దాలుగా కొనసాగుతున్న అంతర్రాష్ట్ర జల వివాదాలకు కేంద్ర ప్రభుత్వం పరిష్కార మార్గం చూపుతోంది. యమునా, నర్మదా, సోన్, కృష్ణా జలాల పంపిణీపై రాష్ట్రాల మధ్య అలాగే, కావేరి వివాదంపై కూడా చర్చలు కొనసాగుతున్నాయి. ఈ చర్యలతో సాగునీటి ప్రాజెక్టులు వేగవంతం కావడంతో పాటు రైతులకు నీటి భద్రత, ప్రజలకు తాగునీటి సౌకర్యం మెరుగుపడనుంది. కేంద్ర ప్రభుత్వం చొరవతో 'నీటి యుద్ధాలు' ఆగి, సాగునీటి ప్రాజెక్టులు వేగవంతం కాబోతున్నాయి. అపారమైన జల వనరులున్నా.. కేవలం వివాదాల వల్ల ఆగిపోయిన ప్రాజెక్టులకు ఈ ఒప్పందాలు కొత్త ఊపిరి పోస్తున్నాయి. దేశ అభివృద్ధిని కుంటుపరుస్తున్న కీలక అంశాల్లో అంతర్రాష్ట్ర జల వివాదాలు ఒకటి. దశాబ్దాల పాటు సాగిన న్యాయ పోరాటాల వల్ల రైతులు, సామాన్యులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. అయితే ప్రధాని మోదీ సూచనల మేరకు కేంద్ర హోంమంత్రి అమిత్ షా, జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్ రంగంలోకి దిగి రాష్ట్రాల ముఖ్యమంత్రులతో చర్చలు జరపడంతో పెండింగ్‌లో ఉన్న సమస్యలకు పరిష్కారం దొరుకుతోంది.యమునా జలాల ఒప్పందం : దాదాపు 30 ఏళ్ల నాటి హరియాణా-రాజస్థాన్ యమునా జల వివాదం పరిష్కారమైంది. ఈ ఒప్పందంతో రాజస్థాన్‌లోని షెకావతి, హరియాణా సరిహద్దు ప్రాంతాలకు అదనపు నీటి లబ్ధి చేకూరుతుంది.నర్మదా ప్రాజెక్టుల పరిష్కారం : గుజరాత్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, రాజస్థాన్ రాష్ట్రాల మధ్య సర్దార్ సరోవర్, ఇందిరా సాగర్ ప్రాజెక్టుల పునరావాసం, ఆర్థిక అంశాలపై 'వన్-టైమ్ సెటిల్‌మెంట్' పూర్తయింది.కిషౌ బహుళార్థసాధక ప్రాజెక్టు హిమాచల్ ప్రదేశ్, ఢిల్లీ, ఉత్తరాఖండ్, ఉత్తరప్రదేశ్, రాజస్థాన్, హరియాణా రాష్ట్రాల మధ్య కీలక భేటీ జరగనుంది. టోన్స్ నదిపై కిషౌ ఆనకట్ట నిర్మాణంతో లక్షలాది మందికి తాగునీరు, విద్యుత్ అందుబాటులోకి రానున్నాయి. బీహార్, జార్ఖండ్ మధ్య సోన్ నది జలాల పంపిణీకి అంగీకారం కుదిరింది. ఒప్పందం ప్రకారం.. నీటిలో జార్ఖండ్‌కు 2 ఓంఈ, బీహార్‌కు 5.75 ఓంఈ నీరు లభిస్తుంది. దీనివల్ల ఇంద్రపురి జలాశయ ప్రాజెక్టు మార్గం సుగమమైంది.కృష్ణా జలాలు: కర్ణాటక, తెలంగాణ, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల మధ్య కృష్ణా జలాల పంపిణీపై కూడా సానుకూల సంకేతాలు వెలువడుతున్నాయి. ఈ మధ్యనే కర్ణాటక, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల ముఖ్యమంత్రులను కేంద్రం ఒక వేదికపైకి తీసుకొచ్చింది.తమిళనాడు, కర్ణాటక మధ్య దశాబ్దాలుగా రగులుతున్న 'కావేరి జల వివాదం' ఇప్పటికీ అత్యంత సున్నితంగా ఉంది. అయితే, ఈ అంశాన్ని కూడా చర్చల ద్వారా పరిష్కరించేందుకు కేంద్రం సిద్ధమవుతోంది. ఇరు రాష్ట్రాల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని, శాస్త్రీయమైన పరిష్కారాన్ని కనుగొనేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు. కేంద్రం చెబుతున్న లెక్కల ప్రకారం.. ఈ పరిష్కారాల వల్ల ప్రత్యక్షంగా రైతులకు సాగునీరు, ప్రజలకు తాగునీరు, రాష్ట్రాలకు విద్యుత్ అందుతాయి. రాష్ట్రాల మధ్య జలవివాదాలకు శాశ్వత పరిష్కారం చూపించే దిశగా కీలక అడుగులు పడుతున్నాయి. ఇప్పటిదాకా ఒకటిగా ఉన్న గోదావరి-కావేరీ అనుసంధాన ప్రాజెక్టును రెండు భాగాలుగా చేపట్టాలని కేంద్రం ప్రతిపాదించింది. అందులో ఒక భాగం సమ్మక్క సాగర్ నుంచి నాగార్జున సాగర్ దాకా కాగా.. రెండోది పోలవరం నుంచి చేపట్టేది. ఈ ప్రక్రియలో భాగంగా రెండు కీలక అడుగులు పడే సంకేతాలు కనిపిస్తున్నాయి. ఒకటి.. 88 టీఎంసీలతో తెలంగాణ చేపట్టిన పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి ఏపీ అంగీకారం తెలపాలి. దానికి బదులుగా 167 టీఎంసీలతో పోలవరం నుంచి గోదావరి-కావేరీ అనుసంధానానికి తెలంగాణ సమ్మతి తెలియజేయాలని కేంద్రం షరతు పెట్టింది. ఇందుకు రెండు రాష్ట్రాలూ సూత్రప్రాయ ఆమోదం తెలిపినట్లు సమాచారం. ఇవి కార్యరూపం దాల్చితే తెలుగు రాష్ట్రాలకు జల వివాదాల విషయంలో శాశ్వతంగా మేలు జరుగుతుందనే అభిప్రాయం కూడా వ్యక్తమవుతుంది. ప్రస్తుతం పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం డీపీఆర్ కేంద్ర జలవనరుల సంఘం (సీడబ్ల్యూసీ) వద్ద పెండింగ్‌లో ఉంది. 90 టీఎంసీలతో డీపీఆర్ సమర్పించగా.. నీటి కేటాయింపులపై సీడబ్ల్యూసీ అభ్యంతరాలు వ్యక్తం చేసింది. ఈ 90 టీఎంసీల్లో 45 టీఎంసీలు పోలవరం నుంచి వచ్చే వాటా కాగా.. మరో 45 టీఎంసీలు తెలంగాణలో మైనర్ ఇరిగేషన్‌లో చేసిన పొదుపు ఖాతాలోనివి. ఈ పథకానికి అనుమతివ్వాలని రాష్ట్ర ప్రభుత్వం చాలాకాలంగా విజ్ఞప్తి చేస్తున్న సంగతి తెలిసిందే. సీఎం రేవంత్, మంత్రి ఉత్తమ్ ఇటీవలే కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్‌ను కలిసి.. జలవివాదాల పరిష్కారానికి చొరవ తీసుకోవాలని కోరారు. తెలంగాణ విజ్ఞప్తితోనే పాలమూరు-రంగారెడ్డికి ఆమోదం తెలుపాలని ఏపీ సీఎం చంద్రబాబును సీఆర్ పాటిల్ ప్రత్యేకంగా కోరారు. పాలమూరుకు ఆమోదం తెలుపడానికి చంద్రబాబు అంగీకారం వ్యక్తం చేశారని.. అదే సమయంలో పోలవరం నుంచి గోదావరి-కావేరీ అనుసంధానానికి తెలంగాణ సమ్మతి తెలిపేలా చూడాలని ఆయన కోరారని తెలుస్తోంది. పోలవరం ప్రాజెక్టుకు అనుమతి లభిస్తే కృష్ణా డెల్టాకు తరలించే 80 టీఎంసీలకు బదులుగా సాగర్ ఎగువన ఉన్న రాష్ట్రాలు 80 టీఎంసీలు వాడుకోవాలని బచావత్ ట్రైబ్యునల్ తీర్పు ఉంది.ఆ తీర్పు మేరకు దక్కే 45 టీఎంసీలతో పాటు గోదావరి-కావేరి అనుసంధానంలో తెలంగాణకు వాటాగా ఇవ్వదలుచుకున్న 43 టీఎంసీలు కలుపుకొని 88 టీఎంసీలతో పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు ఏపీ ఆమోదం తెలపాలి. అలాగే, సమ్మక్కసాగర్‌లో తెలంగాణ తన వాటా 47 టీఎంసీలు వదులుకోవాలి. గోదావరి-కావేరీ అనుసంధానంలో ఏపీ వాటాగా లభించే 45 టీఎంసీలు, కర్ణాటక వాటా 16 టీఎంసీలు(దీనికి బదులుగా బెడ్తి- హీరేవడ్డెటి లింక్ కింద 16టీఎంసీలు కర్ణాటకకు ఇవ్వడం), గోదావరిలో ఏ రాష్ట్రమూ వినియోగించుకొని వాటా కింద 15 టీఎంసీలు, జీసీ లింక్‌లో తమిళనాడు వాటా 44 టీఎంసీలు కలుపుకొని 167 టీఎంసీలతో పోలవరం నుంచి గోదావరి-కావేరి అనుసంధానం చేపట్టడానికి తెలంగాణ గ్రీన్ సిగ్నల్ ఇవ్వాలి. నీటి లభ్యత ఉన్నచోటి నుంచి జలాలు తీసుకెళ్లి కరువు పీడిత ప్రాంతాలకు నీటిని అందించాలనే లక్ష్యంతో 1980లో నేషనల్ పర్ స్పెక్టివ్ ప్లాన్‌లో భాగంగా హిమాయలన్ కాంపోనెంట్ నుంచి పెనిన్సులర్ కాంపోనెంట్‌కు నీటిని తరలించే ప్రతిపాదన వచ్చింది. ఇదే క్రమంలో మహానది(ఒడిశా)-గోదావరి అనుసంధానం కూడా తెరమీదికి తెచ్చారు. ఈ పథకంలో కాటన్ బ్యారేజీ(ధవళేశ్వరం) ఎగువన 230 టీఎంసీలు తెచ్చి వేయాలనేది ప్రతిపాదన. ఇదే క్రమంలో గోదావరిలో 500 టీఎంసీల మిగులు జలాలకు సంబంధించి.. ఇచ్చంపల్లి నుంచి నాగార్జున సాగర్‌తో పాటు మరో నాలుగు అనుసంధాన ప్రతిపాదనలు తెరమీదికి వచ్చాయి. 2014లో రాష్ట్ర అవతవరణ అనంతరం తెలుగు రాష్ట్రాలు గోదావరిలో ఒక్క చుక్కకూడా మిగులు జలాలు లేవని వాదించడంతో ఈ ప్రతిపాదనలన్నీ పక్కనపెట్టారు. ఆ తర్వాత గోదావరిలో ఛత్తీస్‌గఢ్ మరో 50 ఏళ్లయినా వాడుకోని వాటా(148 టీఎంసీల)తో గోదావరి-కావేరీ అనుసంధానం తొలిదశను ప్రతిపాదించారు. దీనికి ఏపీ తప్ప అన్ని రాష్ట్రాలూ సూత్రప్రాయంగా అంగీకరించాయి. ఇచ్చంపల్లికి బదులుగా పోలవరం నుంచే గోదావరి-కావేరీ అనుసంధానం చేపట్టాలని ఏపీ బలంగా పట్టుబడుతున్న సంగతి తెలిసిందే.. తాజాగా పోలవరం-బనకచర్ల క్రాస్ రెగ్యులేటర్ ప్రాజెక్టును ఏపీ తెరమీదికి తెచ్చింది. దీనికి కొనసాగింపుగానే గోదావరి-కావేరీ అనుసంధానాన్ని రెండు భాగాలుగా ప్రతిపాదించారు. ఒకటి.. సమ్మక్కసాగర్(తుపాకులగూడెం) నుంచి సాగర్ దాకా 43 టీఎంసీల తరలింపు. ఈ 43 టీఎంసీలూ సాగర్ ఎగువన ఉన్న శ్రీశైలం నుంచి పాలమూరు-రంగారెడ్డిలో వాడుకునే వెసులుబాటు ఇవ్వనున్నారు. రెండోది పోలవరం నుంచి చేపట్టే గోదావరి-కావేరి అనుసంధానం. అందులో భాగంగా ఉమ్మడి గుంటూరుజిల్లాలోని బొల్లాపల్లిలో రిజర్వాయర్ నిర్మించి, అక్కడి నుంచి టన్నెల్స్ తవ్వడం ద్వారా నీటిని తీసుకెళ్లి.. బనకచర్ల క్రాస్ రెగ్యులేటర్‌లో వేయనున్నారు. ఆ తర్వాత నీటిని సోమశిలకు తరలించి, అక్కడి నుంచి కావేరి గ్రాండ్ ఆనికట్‌కు తమిళనాడు వాటా కింద 44 టీఎంసీలు ఇవ్వనున్నారు.పోలవరం నుంచి వరద జలాల ఆధారంగా గోదావరి-కావేరి అనుసంధానం చేపట్టాలని గత కొంతకాలంగా ఏపీ పట్టుబడుతున్న విషయం విదితమే. తాజా ప్రతిపాదనలు కార్యరూపం దాల్చితే పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకంతో పాటు పోలవరం నుంచి గోదావరి-కావేరీ అనుసంధానంలో తరలించే ప్రాజెక్టులను నికర జలాలతోనే చేపట్టనున్నారు. అదే జరిగితే రెండు ప్రాజెక్టుల డీపీఆర్‌లకు ఆమోదం లభించడమే కాకుండా కేంద్ర నిధులు కూడా విడుదల కానున్నాయి.

# న్యూ ఏజింగ్ టాప్ ప్రయారిటీ

**న్యూఢిల్లీ :** వయసు పెరగడం మానవ జీవితంలో అనివార్యమైన భాగం. కానీ రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఈ ప్రక్రియను మందగించి, ఆరోగ్యకరమైన జీవితకాలాన్ని పెంచడానికి భారీగా పెట్టుబడులు పెడుతున్నారు. ఇందుకోసం సుమారు 26 బిలియన్ డాలర్లు (సుమారు 2 లక్షల కోట్ల రూపాయలు) ఖర్చు చేస్తూ ఒక జాతీయ శాస్త్రీయ కార్యక్రమాన్ని నడుపుతున్నారు.2025లో బీజింగ్‌లో జరిగిన సైనిక కవాతు సందర్భంగా పుతిన్ చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో అవయవాల మార్పిడి ద్వారా మనుషులు యువతను నిలుపుకోవచ్చని, బహుశా అమరత్వం కూడా సాధ్యమవుతుందని చర్చించినట్లు హాట్ మైక్ రికార్డింగ్ ద్వారా బయటపడింది. ఈ చర్చ 2024లో అధికారికంగా ప్రారంభమైన 'న్యూ హెల్త్ ప్రిజర్వేషన్ టెక్నాలజీస్' ప్రాజెక్టుకు సంబంధించినదిగా విశ్లేషకులు భావిస్తున్నారు. రష్యా ప్రభుత్వం దీనిని టాప్ ప్రయారిటీ శాస్త్రీయ కార్యక్రమంగా ప్రకటించిందిఈ కార్యక్రమం అనేక అధునాతన రంగాలపై దృష్టి పెట్టింది. కణాల వృద్ధాప్యాన్ని నెమ్మది చేసే చికిత్సల అభివృద్ధి. ఇది ప్రాజెక్టులో కీలక భాగం. కణజాలాలు, అవయవాలను 3డీ ప్రింటింగ్ ద్వారా తయారు చేయడం. ఇప్పటికే ఎలుకల థైరాయిడ్ గ్రంథి, మానవ కార్టిలేజ్ విజయవంతంగా ప్రింట్ చేశారు. 2030 నాటికి పూర్తి మానవ అవయవాలను సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. జన్యుపరంగా మార్చిన మినీ పందులలో మానవ అనుకూల అవయవాలు పెంచి, మనుషులకు మార్పిడి చేయడం. ఇది అవయవాల కొరతను తగ్గించడానికి సహాయపడుతుంది. క్రయోథెరపీ ఇవి కణాలను రక్షించడానికి ఉపయోగపడతాయి. ఈ సాంకేతికతలు ప్రపంచవ్యాప్తంగా (ముఖ్యంగా సిలికాన్ వ్యాలీలో) జరుగుతున్న పరిశోధనలతో సమాంతరంగా ఉన్నాయి. రష్యా వాటిని రాష్ట్ర స్థాయిలో ప్రాధాన్యత ఇచ్చి ముందుకు తీసుకెళ్తోంది.ఈ ప్రాజెక్టును పుతిన్ కుమార్తె, ఎండోక్రై నాలజిస్ట్ మరియా వొరొంత్సోవాకు అప్పటించారు. ఆమె నేతృత్వంలోని జన్యు పరిశోధనలతో అనుసంధానించారు. ఆమె రాష్ట్ర జన్యు కార్యక్రమాలను పర్యవేక్షిస్తున్నారు. ఇది వ్యక్తిగత ఆసక్తిని రాష్ట్ర విధానంగా మార్చడానికి సహాయపడింది.ఈ ప్రాజెక్టు ఆశావాదాన్ని కలిగిస్తుంది. జీన్ థెరపీ, రీజెనరేటివ్ మెడిసిన్ వంటి రంగాలు వేగంగా అభివృద్ధి చెందుతున్నాయి. అవయవాల మార్పిడి ద్వారా జీవితకాలం పొడిగించడం సాంకేతికంగా సాధ్యమవుతుంది, కానీ పూర్తి అమరత్వం ఇప్పటికీ శాస్త్రీయంగా దూరంలోనే ఉంది. అవయవాల తిరస్కరణ, జన్యు మార్పుల భద్రత, జంతు ప్రయోగాల నైతికత వంటి సవాళ్లు ఉన్నాయి. ఇలాంటి అధునాతన చికిత్సలు మొదట్లో సంపన్నులు లేదా శక్తివంతులకు మాత్రమే అందుబాటులోకి రావచ్చు. ఇది సామాజిక అసమానతలను పెంచవచ్చు. అలాగే, జంతువులను ఉపయోగించి అవయవాలు పెంచడం వల్ల నైతిక చర్చలు రావచ్చు.రష్యాలో ఆయుర్దాయం తగ్గుతున్న నేపథ్యంలో ఈ ప్రయత్నం సానుకూలం. అయితే, యుద్ధం నేపథ్యంలో ఈ భారీ నిధులు ఇతర సామాజిక?ఆర్థిక అవసరాలకు ఉపయోగపడాలని విమర్శలు వస్తున్నాయి. చైనాతో సహకారం సాధ్యమైతే బయోటెక్నాలజీ రంగంలో రష్యా?చైనా బలం పెరగవచ్చు. ప్రపంచవ్యాప్తంగా ఇలాంటి పోటీ పెరగడం వల్ల మానవాళికి మంచి చికిత్సలు వచ్చే అవకాశం ఉంది. ఈ అభివృద్ధులు శాస్త్రం ఎంతవరకు మానవ సామర్థ్యాలను విస్తరించగలదో చూపిస్తాయి. ఫలితాలు ఏమైనా, ఇవి మానవాళి ముందుకు సాగడానికి ఒక ముఖ్యమైన అధ్యాయం.

# సాగుబడిని చంపేస్తిరి గదరా!

జూలై 8వ తేదీ రాత్రి... యాదాద్రి జిల్లా రామన్నపేట మండలం ఇస్కిళ్ల గ్రామం. 32 ఏండ్ల మైల సురేశ్ ఇంటి దూలానికి వేలాడుతున్నడు. ఎకరం పొలం... ఇంకొంత కౌలు... రూ.5.5 లక్షల బ్యాంకు అప్పు. పంట పండింది.. చేతికీ అందింది. కానీ కొనే దిక్కేది? దానికి గిట్టుబాటు ధర ఏది? గిట్టుబాటు లేదని అప్పులోడు ఆగుతడా! వడ్డీ మీద వడ్డీ పెరిగింది. అది రైతు మెడకు ఉరితాడై బిగిసింది. ఇది ఒక్క సురేశ్ వ్యథ కాదు. మొన్నటి ఎండాకాలంలోనే మెదక్‌లో రాజయ్య, ఖమ్మంలో సుధాకర్, సిద్దిపేటలో వెంకటేశ్, ఆదిలాబాద్‌లో మల్లేశ్... పేర్లు మారుతున్నయి, ఊర్లు మారుతున్నయి. కానీ చావులు కొనసాగుతున్నయి. తుంగతుర్తి మండలం అన్నారం గ్రామంలో రైతు ఎల్లయ్యను కదిలిస్తే.. 'కేసీఆర్ జీవం పోసిన సాగుబడిని రేవంత్ సర్కార్ చంపేస్తున్నది గదరా! ఒక్క ఓటు వేసి ఎంత పాపం మూట గట్టుకుంటిమి' అనే ఆవేదన ఆయన నోటి నుంచి వచ్చింది.

ఉమ్మడి పాలనలో తెలంగాణ భౌగోళిక, జీవ వైవిధ్యాన్ని పూర్తిగా విస్మరించిండ్రు. వరి పరిశోధనలన్నీ గుంటూరు, ఉభయ గోదావరి కేంద్రాలుగానే తిరిగినయి. అప్పటి 13 జిల్లాలల్ల పది జిల్లాలు సముద్రం ఒడ్డుననే ఉన్నందున, తీర ప్రాంతపు తేమ గాలికి తగ్గ వంగడాలే సృష్టించి, బలవంతంగా మన నెత్తిన రుద్దిండ్రు. మన గాలి వేరు, మన నేల వేరు, మన ప్రకృతి వేరు. కానీ తెలంగాణ గతిలేక అవే కోస్తా విత్తనాలు సాగు చేసేటోళ్లు. మొలక అలికింది మొదలు.. పంట చేతికందేదాక దినదిన గండమే. ఉల్లికోడు, అగ్గి తెగులు, పేనుబంక అన్నీ వలస పాలన విత్తనాల పుణ్యమే. పంటతో కాదు.. వలస గింజతోనే రైతు ఓడిపోయేటోడు. +వశీస్త్రతీఖుజూష్ట్రఅఎ =వటవతీవఅఎవ

మన రాష్ట్రం మనకు వచ్చాక ఈ అన్యాయాన్ని సరిదిద్దిండు కేసీఆర్. చెరువుల పునరుద్ధరణతో తెలంగాణ జరంత నిమ్మలపడ్డ తర్వాత, మన గాలికి తగ్గ వరి వంగడాల సృష్టిపైనే సీఎంగా దృష్టి పెట్టిండు. ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలను పురమాయిస్తే.. నికార్సయిన తెలంగాణ వంగడం 'బతుకమ్మ' పేరుతో ఎదిగింది. పెద్దఎత్తున ధాన్యం పండింది. ఆ తర్వాత తెలంగాణ సోనా (ఆర్ఎన్ఆర్-15048) వచ్చింది. ఇది దేశ ధాన్యం మార్కెట్‌నే కుదిపేసింది, క్వింటాకు రూ.3,545 దాకా ధర పలికింది. కర్నూల్ సోనా బియ్యం పక్కకు పోయి తెలంగాణ సోనా బియ్యం మార్కెట్‌లోకి చేరింది. అటు జల విప్లవం, ఇటు హరిత విప్లవంతో తెలంగాణ వ్యవసాయ రూపురేఖలే మారిపోయినయి. దీనికి తోడు రైతుబంధు, 24 గంటల ఉచిత విద్యుత్తు, రికార్డు స్థాయి కొనుగోలు కేంద్రాల విస్తరణతోపాటు అన్నీ కలిసి తెలంగాణ రైతు తొలిసారి పంట బర్కతి చూసిండు.

ఇప్పుడు రేవంత్‌రెడ్డి బోనస్ పేరుతో రైతు మెడకు కొత్త ఉచ్చు పేసిండు. ఏడు సన్న వంగడాలకే బోనస్ అంట. ఆర్ఎన్ఆర్-15048, బీపీటీ-5204, కేఎన్ఎస్-1638, హెచ్ఎంటీ సోనా, జై శ్రీరామ్, వరంగల్-44, కేఎన్ఎం-7715. ఈ రకాలనే సాగు జేయాలె, ఆన్లైన్ల నమోదు జేయాలె అంటున్నరు. మిగతా 26 రకాల్ని ఒక్క కలం పోటుతో అవతల పడేసిండ్రు. మిర్యాలగూడ రైతన్న తరతరాలుగా పండించే 'చిట్లు' (చిట్టి ముత్యాలు)కు జన్యు ధ్రువీకరణ లేదని పక్కన పెట్టిండ్రు.

చిట్లు ఇప్పటి వడ్లు కాదు.. అవి కృష్ణదేవరాయల కాలం నుంచి వారసత్వంగా వచ్చాయని ఈ పాలకులకు ఎవరు చెప్పాలి? కావేరి వద్దంట... జెయింట్ బీపీటీ వద్దంట.. రైతు తన నేలకు, తన అనుభవానికి, తన మార్కెట్‌కు తగ్గ గింజను తానే ఎంచుకొని పండిస్తానంటే రేవంత్‌రెడ్డి ప్రభుత్వం అంగీకరించదట. ఉమ్మడి రాష్ట్రంలో కోస్తా వంగడాలు రుద్దినట్టే... ఇప్పుడు సచివాలయంలో కూర్చొని నిర్ణయించిన ఏడు వంగడాలనే తెలంగాణ రైతుపై మళ్లీ రుద్దుతున్నరు. ఇది బోనస్ విధానమా? లేక రైతు స్వేచ్ఛకు సంకెళ్లు వేసే మంత్రాంగమా?

ఇదొక్కటే కాదు.. జూన్ నెలలో 58% లోటు నమోదైందని చెప్తున్నరు. 15 జిల్లాల్లో 59% మైనస్ వర్షపాతం కురిసిందని, ' సంవత్సరాల్లో ఎన్నడూ లేని అనావృష్టి' అని చెప్తున్నరు. ఇట్లాంటి కరువు పరిస్థితుల్లో కాళేశ్వరం ప్రాజెక్టును వాడుకుంటే ఎట్లుండేది? దేవుడు ఇచ్చిన వరంలా నిలబడేది. తాజా లెక్కల ప్రకారం.. మేడిగడ్డ వద్ద గోదావరిలో 70 వేల క్యూసెక్కులకుపైగా ప్రవాహం కొనసాగుతున్నది. ఆ నీటిని అన్నారం, సుందిళ్ల మీదుగా మల్లన్నసాగర్, కొండపోచమ్మ, మధ్యమానేరు వంటి రిజర్వాయర్లకు ఎత్తిపోస్తే.. తెలంగాణ అంత నారుమళ్లతో పచ్చగా ఉండేది.

కానీ కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేస్తానంటూ ప్రగల్భాలు పలుకుతున్న రేవంత్‌రెడ్డి రాజకీయ కక్షతో ప్రాజెక్టును పక్కన పెట్టిండు. కానీ కాళేశ్వరం ప్రాజెక్టును నిలిపేయడం వల్ల నష్టపోయింది కేవలం నీటి పారుదల వ్యవస్థ కాదు... తెలంగాణ రైతు భరోసా అని కాంగ్రెస్ పాలకులు గుర్తించాలి. పంట పండించినా రైతుకు గిట్టుబాటు లేదు. కేంద్ర ప్రభుత్వం మక్కకు క్వింటాకు రూ.2,410 మద్దతు ధర ప్రకటించినా, గన్నీ బ్యాగులు, రవాణా, అదనపు తూకాల పేరుతో రైతు చేతికి అందేది రూ.2,050 వరకే. కొన్ని జిల్లాల్లో కొనుగోలు కేంద్రాలే లేక దళారులకు రూ.1,700-1,750కే అమ్ముకోవాల్సి వస్తున్నది. పసుపు రైతుదీ ఇదే దుస్థితి.

ఎంఎస్పీ కాగితాలకే పరిమితమైంది. వరి పండించిన కౌలు రైతుల్లో కేవలం 17-20 శాతం మంది, పత్తి రైతుల్లో 6.7 శాతం మంది మాత్రమే ప్రభుత్వానికి నేరుగా విక్రయించగలుగుతున్నరు. మిగతావాళ్లంతా దళారుల దయా దాక్షిణ్యాల మీద పంట అమ్ముకుంటున్నారని తెలంగాణ కౌలు రైతుల సర్వే-2026 తేల్చి చెప్పింది. ఐదు ఎకరాల లోపు రైతు రూ.3-5 లక్షల అప్పులో చిక్కుకొంటే ఆత్మహత్యల ప్రమాదం పెరుగుతుందని వ్యవసాయ నిపుణులు హెచ్చరిస్తున్నరు. 'దేశంలో రైతుల సగటు అప్పుల్లో ఆంధ్రప్రదేశ్ మొదటి స్థానంలో, తెలంగాణ రెండో స్థానంలో ఉన్నట్టు కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలు తేల్చి చెప్పాయి.

రైతుకు విత్తనపు గింజ ఎంపిక స్వేచ్ఛను పాలకులు కుదించిండ్రు. సన్న వడ్ల బోనస్‌పై ఆంక్షలు పెట్టిండ్రు. కాళేశ్వరం నీళ్లను దూరం చేసిండ్రు. కొనుగోలు వ్యవస్థను నిర్వీర్యం చేసిండ్రు. రైతు భరోసాను వాయిదాల పాల్జేసిండ్రు. యాప్ పెట్టి యూరియా అందకుండా చేసిండ్రు. కేసీఆర్ వేసిన వ్యవసాయ పునాదులను ఒక్కొక్కటిగా బలహీనపరుస్తూ సాగుబడినే సంక్షోభంలోకి నెట్టడం రాష్ట్రానికి శుభసూచకం కాదు.

ఇంకెన్ని కడగండ్లు దాటితే తెలంగాణ వ్యవసాయం తేరుకుంటుంది? 'సాగుబడిని చంపేస్తిరి గదరా!' అని అన్నారం ఎల్లయ్య గుండె లోతుల నుంచి వచ్చిన మాట వెనుక ఎంత వేదన, ఎంతటి చేదు అనుభవం దాగి ఉన్నదో తెలంగాణ పల్లెల్లో తిరిగితే అర్థమవుతుంది. యూరియా దగ్గరా రైతు ఆందోళన తగ్గే సూచనలు కనిపించడం లేదు. ఈ ఖరీఫ్‌లో తెలంగాణకు 11.5 లక్షల టన్నుల యూరియా అవసరమని ప్రభుత్వమే అంచనా వేసింది. కేంద్రం 10 లక్షల మెట్రిక్ టన్నులకే ఒప్పుకోవడంతో సీజన్ మొదలయ్యే నాటికే 1.5 లక్షల టన్నుల లోటు స్పష్టమైంది.

ఇదే సమయంలో గత 125 ఏండ్లలోనే అత్యల్ప వర్షపాతం నమోదవడంతో 17 జిల్లాల్లో సాగు ఆశించిన స్థాయికి చేరలేదు. అయినా జూలై మొదటి వారానికే సుమారు 2.38 లక్షల టన్నుల యూరియా రైతుల చేతికి వెళ్లినట్టు ప్రభుత్వమే ప్రకటించింది. అసలు యూరియా వినియోగంలో అత్యంత కీలకమైన జూలైఆగస్టు నెలలు ఇప్పుడే మొదలవుతున్నయి. వ్యవసాయశాఖ అంచనాల ప్రకారమే ఈ రెండు నెలల్లో ప్రతి నెలా మరో 1.5 నుంచి 3 లక్షల టన్నుల వరకు అదనపు అవసరం ఉంటుంది. అంటే వర్షాలు ఆలస్యమైనంత మాత్రాన రైతు అవసరం తగ్గలేదు... వాయిదా పడింది అంతే. ఆ వాయిదా పడిన డిమాండ్ వానలు కుదిరిన వెంటనే ఒక్కసారిగా విరుచుకుపడటం ఖాయం.

యాప్‌లు, గణాంకాలతో ప్రభుత్వం మభ్యపెడుతున్నది. అవసరమైన బఫర్ నిల్వలు పెంచడం, అదనపు కేటాయింపులు ముందుగానే రాబట్టడం, జిల్లాల వారీగా రైతుకు స్పష్టమైన భరోసా కల్పించడం వంటి చర్యలు కనిపించడం లేదు. ఎరువుల కొరత అనేది వచ్చిన తర్వాత ఎదుర్కొనే సంక్షోభం కాదు... సంక్షోభం వచ్చిన తర్వాత సమీక్షలు పెట్టడం పరిపాలన ధర్మం కాదు. ముందే అంచనా వేసి నివారించాల్సిన బాధ్యత. ఆ వైఫల్యం చివరికి యూరియా కొరతగా కాదు... రైతు గుండె కోతగా బయటపడుతుంది. రెండు పాలనల మధ్య తేడాను గణాంకాలు మాత్రమే చెప్పడం లేదు. కేవలం నాయకుల ప్రసంగాలు మాత్రమే చెప్పడం లేదు... పంట పొలమే చెప్తున్నది. కేసీఆర్ నేలకు తగ్గ గింజ ఇచ్చిండు... నీళ్లిచ్చిండు... పెట్టుబడికి, గిట్టుబాటుకు భరోసా ఇచ్చిండు. రేవంత్‌రెడ్డి పాలనలో ఇప్పుడా సాగుబడి పునాదులు కదులుతున్నయనే ఆవేదనే రైతు మాటల్లో వినిపిస్తున్నది.

# అమ్ములపొదిలో పాశుపతాస్త్రం

**న్యూఢిల్లీ :** భారత రక్షణ రంగం పాశుపతాస్త్రంను సిద్ధం చేసింది. ఇప్పటికే ప్రపంచంలో అత్యంత శక్తి వంతంగా గుర్తింపు పొందిన ఇడియన్ ఆర్మీ చేతిలోకి ఇది రావడంతో మరింత బలం చేకూరినట్లయింది. పూర్తిగా స్వదేశీ సాంకేతికతతో అభివృద్ధి చేసిన 'పినాకా లాంగ్ రేంజ్ గైడెడ్ రాకెట్ ను విజయవంతంగా పరీక్షించారు. దీంతో భారత సైన్యం దీర్ఘదూర దాడి సామర్థ్యం మరింత బలోపేతమైంది. అయితే ఇది ఎలా తయారైంది? దీని వల్ల సైన్యానికి ఎటువంటి ఉపయోగం?ఒడిశాలోని చాందీపూర్ ఇంటిగ్రేటెడ్ టెస్ట్ రేంజ్ లో 8, జూలై 2026న నిర్వహించిన ఈ పరీక్షలో రాకెట్ నిర్దేశించిన 60 కిలోమీటర్ల కనిష్ఠ దూరాన్ని అత్యంత కచ్చితత్వంతో చేరుకుని లక్ష్యాన్ని ఛేదించింది. పరీక్ష సందర్భంగా ప్రయోగించిన పినాకా ఎల్ఆర్‌జీఆర్ ముందుగా నిర్దేశించిన మార్గాన్నే అనుసరిస్తూ ఎలాంటి వ్యత్యాసం లేకుండా ప్రయాణించింది. చివరికి లక్ష్యాన్ని అత్యంత ఖచ్చితత్వంతో తాకింది. రాకెట్ గైడెన్స్, నావిగేషన్, కంట్రోల్ వ్యవస్థలు అద్భుతంగా పనిచేశాయని ఈ పరీక్ష మరోసారి నిరూపించింది.పినాకా ఎల్ఆర్‌జీఆర్‌ను డీఆర్‌డీవో ఆధ్వర్యంలో అభివృద్ధి చేశారు. పూణెలోని ఆర్మమెంట్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఎస్టాబ్లిష్‌మెంట్ , హై ఎనర్జీ మెటీరియల్స్ రీసెర్చ్ లాబొరేటరీ (లు ఈ రాకెట్ రూపకల్పనలో కీలక పాత్ర పోషించాయి. అలాగే హైదరాబాద్‌లోని డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ లాబొరేటరి , రీసెర్చ్ సెంటర్ ఇమారత్ గైడెన్స్, నావిగేషన్, నియంత్రణ వ్యవస్థలకు అత్యాధునిక సాంకేతిక సహకారం అందించాయి.పినాకా ఎల్ఆర్‌జీఆర్ సాధారణ రాకెట్ కాదు. ఇది లక్ష్యానికి చేరుకునేంతవరకు తన దిశను సరిచేసుకుంటూ ప్రయాణించే గైడెడ్ రాకెట్. అందువల్ల శత్రు కమాండ్ సెంటర్లు, బంకర్లు, వ్యూహాత్మక స్థావరాలు వంటి కీలక లక్ష్యాలను అత్యంత కచ్చితత్వంతో ధ్వంసం చేయగలదు. తక్కువ సమయంలో భారీ అగ్నిశక్తిని ప్రదర్శించగల సామర్థ్యం దీనికి ప్రత్యేకత.ఈ విజయవంతమైన పరీక్షతో భారత సైన్యానికి అత్యాధునిక ఆయుధ వ్యవస్థ మరోటి అందుబాటులోకి రానుంది. సరిహద్దు భద్రత, ఉగ్రవాద వ్యతిరేక ఆపరేషన్లు, యుద్ధ పరిస్థితుల్లో వేగవంతమైన ప్రతిస్పందనకు ఈ రాకెట్ కీలకంగా ఉపయోగపడుతుందని రక్షణ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. భారత భూసేన అగ్నిశక్తిని మరింత పెంచడంలో పినాకా కీలక పాత్ర పోషించనుంది. ఈ పరీక్ష స్వదేశీ రక్షణ తయారీ సామర్థ్యానికి మరో నిదర్శనంగా నిలిచింది. విదేశీ ఆయుధాలపై ఆధారపడకుండా అత్యాధునిక రాకెట్ వ్యవస్థలను దేశీయంగానే అభివృద్ధి చేయగల సామర్థ్యం భారత్‌కు ఉందని ఈ పరీక్ష మరోసారి ప్రపంచానికి చాటిచెప్పింది. రక్షణ రంగంలో స్వావలంబన లక్ష్యానికి ఇది మరింత బలాన్ని చేకూర్చనుంది.పినాకా లాంగ్ రేంజ్ గైడెడ్ రాకెట్ విజయవంతమైన పరీక్షతో భారత్ ఆధునిక రాకెట్ సాంకేతికతలో మరో కీలక అడుగు వేసింది. ఖచ్చితత్వం, దీర్ఘదూర దాడి సామర్థ్యం, స్వదేశీ అభివృద్ధి వంటి అంశాల్లో ఈ వ్యవస్థ భారత రక్షణ రంగానికి కొత్త బలాన్ని అందించనుంది. భవిష్యత్తులో మరిన్ని అత్యాధునిక ఆయుధ వ్యవస్థల అభివృద్ధికి ఇది మార్గదర్శకంగా నిలుస్తుందని రక్షణ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

**మహిళల భద్రత పై షి టీమ్ బాధ్యత**
**ఎస్పీ సంగ్రామ్ సింగ్ జి పాటిల్**

అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)

జిల్లా ఎస్.పి. సంగ్రామ్ సింగ్ జి పాటిల్ ఐ పి ఎస్ ఆదేశాల మేరకు కల్వకుర్తి పట్టణంలోని సి బి ఎం పాఠశాల మరియు కళాశాల లో షి టీశీ ఆధ్వర్యంలో నిర్వహించిన సామాజిక అవగాహనా కార్యక్రమం జరిగింది.

కార్యక్రమంలో భాగంగా సి సి ఎస్ ఇన్స్పెక్టర్ శంకర్ మాట్లాడుతూ, గంజాయి మొదలగు మత్తు పదార్థాల అక్రమ రవాణా మరియు వినియోగం వలన భవిష్యత్తులో యువత ప్రమాదంలో పడుతుందని, మత్తు పదార్థాల బారిన పడి ఎంతోమంది యువత భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతోందని, కొంతమంది యువత జల్సా జీవితంతో పాటు సులభంగా డబ్బు సంపాదన కోసం అక్రమ మార్గంలో గంజాయితో పాటు ఇతర మత్తు పదార్థాలను డ్రగ్స్ విక్రయిస్తూ అక్రమ రవాణాకు పాల్పడుతున్నారని తెలిపారు. అలాంటి నేరస్తులతో పాటు, మత్తు పదార్థాలను వినియోగించే వ్యక్తులకు చట్టపరమైన శిక్షలు తప్పవని తెలియజేయటం జరిగింది. అదేవిధంగా షీ టీమ్ విజయలక్ష్మి మాట్లాడుతూ మహిళలు, బాలికల భద్రత కోసం తెలంగాణ పోలీసు శాఖ ఏర్పాటు చేసిన ప్రత్యేక విభాగం. మహిళలపై జరిగే ఈవ్ టీజింగ్, వేధింపులు, స్టాకింగ్, సైబర్ వేధింపులు వంటి నేరాలను నివారించడం దీని ప్రధాన లక్ష్యం. అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం, ఫిర్యాదులను స్వీకరించడం, బాధితులకు కౌన్సెలింగ్ అందించడం, అవసరమైనప్పుడు చట్టపరమైన చర్యలు తీసుకోవడం ద్వారా మహిళల్లో భద్రతా భావాన్ని పెంపొందిస్తుంది. సమాజంలో మహిళలు నిర్భయంగా జీవించేందుకు షీ టీమ్ కీలక పాత్ర పోషిస్తుంది. బాలబాలికలు చదువుపై దృష్టి పెట్టి, విలువలతో కూడిన జీవనవిధానంతో, క్రమశిక్షణతో కృషి చేయడం వలన ఉత్తమ భవిష్యత్తు లభిస్తుందని విద్యార్థులకు సూచించారు. తెలంగాణ సాంస్కృతిక సారధి కళా బృందం సభ్యులు ఆటపాటలతో వివిధ సామాజిక అంశాలపై అవగాహన కల్పించారు. గంజాయి మొదలగు



మత్తు పదార్థాల అక్రమ రవాణా మరియు వినియోగం వలన భవిష్యత్తులో యువత ప్రమాదంలో పడుతుందని, మత్తు పదార్థాల బారిన పడి ఎంతోమంది యువత భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతోందని, కొంతమంది యువత జల్సా జీవితంతో పాటు సులభంగా డబ్బు సంపాదన కోసం అక్రమ మార్గంలో గంజాయితో పాటు ఇతర మత్తు పదార్థాలను డ్రగ్స్ విక్రయిస్తూ అక్రమ రవాణాకు పాల్పడుతున్నారని తెలిపారు. అలాంటి నేరస్తులతో పాటు, మత్తు పదార్థాలను వినియోగించే వ్యక్తులకు చట్టపరమైన శిక్షలు తప్పవని, సమాజంలోని మనందరం కలిసికట్టుగా పనిచేస్తూ భవిష్యత్తులో నాగర్ కర్నూల్ జిల్లాను గంజాయి రహిత జిల్లాగా మార్చాలన్న జిల్లా ఎస్.పి . సంగ్రామ్ సింగ్ జి పాటిల్ సంకల్పాన్ని తెలియజేశారు. మాదకద్రవ్యాల అక్రమ రవాణా మరియు అమ్మకాల సమాచారాన్ని సంబంధిత పోలీసు స్టేషన్ కు గానీ, లేదా 1908 కి సమాచారం ఇవ్వగలరని చెప్పారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయి అని అన్నారు. అపరిచిత వ్యక్తులు ఫోన్ చేసి మీ పేరు మీద మా యాప్ లో లోన్ వచ్చిందని లేదా మీకు కోడ్ పంపించి దానిని స్కాన్ చేస్తే మీకు డబ్బులు వస్తాయని చెప్పిన యెడల నమ్మకండి. అది సైబర్ మోసం అని తెలుసుకోండి. ఇంటర్నెట్లో ఓటీపీ నంబర్ గానీ బ్యాంక్ కార్డ్స్ నంబర్ గానీ ఎవరికీ పంపవద్దని, ఒకవేళ ఎవరైనా సైబర్ నేరానికి గురైనట్లయితే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నంబర్ 1930 కి లేదా సంబంధిత పోలీసు స్టేషన్ కు కాల్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. బాల్య వివాహాల వలన అనేక అనర్థాలు జరగుతున్నాయని, ఎవరూ బాల్య వివాహాలు చేసుకోవద్దని, ఎవరైనా అలా చేయాలని ప్రయత్నించినచో చైల్డ్ హెల్ప్ లైన్ నంబర్-1098 కు ఫోన్ చేయాలని కోరారు. అలాగే యువత సామాజిక మాధ్యమాలు, మొబైల్ ఫోన్లు, మద్యం వంటి వ్యసనాలకు దూరంగా ఉండాలని తెలియజేస్తూ. మైనర్లు, లైసెన్సు లేనివారు, మద్యం తాగినవారు ఎలాంటి వాహనం నడపకూడదని, రోడ్డు ప్రమాదాల వలన అనేక మంది ప్రాణాలు కోల్పోతున్నారని, వాటిని మనందరం నివారించేందుకు కృషి చేద్దామని తెలిపారు. రకరకాల పద్ధతులలో మాయమాటలు చెప్పి పిల్లలను, అమ్మాయిలను, యువతను, మహిళలను అక్రమ రవాణా చేసే వారి పట్ల జాగ్రత్తగా ఉండాలని, అలాంటి అనుమానితులు ఉంటే వెంటనే సంబంధిత పోలీసులకు 8712657745 కు డయల్-100 లేదా షీ టీం నే శీబర్ 8712657676 కు ఫోన్ చేసి తెలియజేయాలని తెలిపారు. మన జిల్లా ప్రజలు ముఖ్యంగా యువత, విద్యార్థులు, బాలబాలికలు గొప్పగా ఎదగాలన్న జిల్లా ఎస్.పి. శ్రీ సంగ్రామ్ సింగ్ జి పాటిల్ సందేశాన్ని పోలీసులు వినిపించారు. ఈ కార్యక్రమంలో సి సి ఎస్ ఇన్స్పెక్టర్ శంకర్ కల్వకుర్తి ఇన్స్పెక్టర్ భీమ్ కుమార్, శుభ ఇన్స్పెక్టర్ కురుమూర్తి, షి టీమ్ ఇంచార్జీ విజయలక్ష్మి సాయి, షి టీమ్ సభ్యులు హెడ్ కానిస్టేబుల్ లు వెంకటయ్య, వెంకటస్వామి, పద్మావతి, వెంకటేష్ నాయక్, జానకిరాములు ఎ ఎస్ ఐ హెడ్ కానిస్టేబుల్ వెంకట్రాములు, గోపాల్ మరియు కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపల్ భాగ్యలక్ష్మి, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# ఓటు హక్కు కలిగిన ప్రతిఒక్కరు ఎస్ఐఆర్ సద్వినియోగం చేసుకోవాలి..

**కల్వకుర్తి పట్టణ మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్**

అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)

ఓటు హక్కు కలిగిన ప్రతిఒక్కరు ప్రత్యేక ఓటరు జాబితా సవరణ ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని తప్పనిసరిగా సద్వినియోగం చేసుకోవాలని కల్వకుర్తి పట్టణ మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ కోరారు. శుక్రవారం కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని 9వ,10వ,22వ, వార్డుల్లో జరుగుతున్న ప్రత్యేక ఓటర్ సవరణ జాబితా ఎస్ఐఆర్ కార్యక్రమాలను కల్వకుర్తి పట్టణ మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్,మున్సిపాలిటీ వైస్ చైర్మన్ షానవాజ్ ఖాన్,లు స్థానిక వార్డు కౌన్సిలర్లతో కలిసి పరిశీలించారు. అనంతరం కల్వకుర్తి మున్సిపాలిటీకి చెందిన పలువురు లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి ద్వారా మంజూరైన చెక్కులను మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్,మున్సిపాలిటీ వైస్ చైర్మన్ షానవాజ్ ఖాన్,లు పంపిణి చేశారు. అదేవిధంగా వారు 10వ వార్డులో స్థానిక వార్డు కౌన్సిలర్ షేక్ ఏజాస్,తో కలిసి ఇందిరమ్మ లబ్ధిదారి ఇంటి గృహ ప్రవేశ కార్యక్రమంలో



పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి చీమ్ముల శ్రీకాంత్ రెడ్డి,పట్టణ అధ్యక్షుడు పుస్తకాల రాహుల్,మున్సిపాలిటీ కౌన్సిలర్లు చిత్తారీ ఎల్లమ్మ శ్రీనివాసులు,షేక్ ఏజాస్, కొల్లోజు రాజేష్ కుమార్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రమాకాంత్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ జిల్లా చైర్మన్ యాహియఖాన్,నాయకులు చంద్రకాంత్ రెడ్డి,గణేష్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్య పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

**సర్పంచ్ ల సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షుడు లక్ష్మీ నర్సింహా రెడ్డి**

అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)

ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు అనేది అత్యంత శక్తివంతమైన ఆయుధమని, అటువంటి పవిత్రమైన ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అని రాష్ట్ర సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షుడు లక్ష్మీ నర్సింహ రెడ్డి అన్నారు. ఎన్నికల కమిషన్ చేపట్టిన 'స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్' ఎస్ ఐ ఆర్ ప్రక్రియలో భాగంగా, స్వగ్రామంలో ఆయన స్వయంగా తన వివరాలను, సంబంధిత బూత్ లెవల్ అధికారులకు ఎన్యుమరేషన్ ఫారాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అర్హులైన ప్రతి ఒక్కరూ ఎస్ ఐ ఆర్ ప్రక్రియలో చురుగ్గా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఎన్నికల జాబితాను మరింత పారదర్శకంగా, దోషరహితంగా రూపొందించాలని అధికారులను కోరారు. ఓటర్ల జాబితాలో తప్పులను సరిదిద్దడం, మరణించిన వారి పేర్లను తొలగించడం, డూప్లికేషన్ అరికట్టడం పకడ్బందీగా నిర్వహించాలని కోరారు. బూత్ లెవల్ అధికారులు ఇంటింటికీ తిరిగి పంపిణీ చేసిన ఎన్యుమరేషన్ ఫారాలలో, ఓటర్లు తమ వివరాలను అందించాలని సూచించారు. ఓటర్లు



తమ ఆధార్ మరియు ఇతర గుర్తింపు పత్రాలను సిద్ధంగా ఉంచుకుని, సరైన వివరాలను బి ఎల్ ఓ లకు అందించాలని కోరారు. ఓటు వేయడం అంటే కేవలం ఒక హక్కు మాత్రమే కాదు, దేశ భవిష్యత్తును నిర్ణయించే బాధ్యత" అని లక్ష్మీ నర్సింహ రెడ్డి స్పష్టం చేశారు. ఎన్నికల జాబితాలో తప్పులు దొర్లకుండా, ప్రజలు తమ వివరాలు సరిచూసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ ప్రక్రియకు అధికారులుతోడ్పాటునందించాలని కోరారు. రాజకీయాలకు అతీతంగా, ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసే ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో చెన్నకేశవ స్వామి ఆలయ కమిటీ చైర్మన్ గూడూరు జంగారెడ్డి, జయేందర్ రెడ్డి, జాంగిర్ అలీ, జంగయ్య, లతీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత పధకాలకు కోర్టు బ్రేక్

**హైదరాబాద్ :** తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 'కల్యాణ లక్ష్మి', 'షాదీ ముబారక్' పథకాలు ఇప్పుడు న్యాయపరమైన చిక్కుల్లో పడ్డాయి. నిరుపేద కుటుంబాల్లోని ఆడపిల్లల పెళ్లిళ్లకు ఆర్థిక సాయం అందించే ఉద్దేశంతో ప్రవేశపెట్టిన ఈ పథకాల చట్టబద్ధతపై తెలంగాణ హైకోర్టు తీవ్ర సందేహాలను, అభ్యంతరాలను వ్యక్తం చేసింది. అసెంబ్లీ ఆమోదం లేకుండా, కేవలం ప్రభుత్వ ఉత్తర్వుల ద్వారా వందల, వేల కోట్ల ప్రజాధనాన్ని ఏ విధంగా పంపిణీ చేస్తారని న్యాయమూర్తి జస్టిస్ ఎన్.వి. శ్రవణ్ కుమార్ నిలదీశారు. ఈ వ్యవహారంపై పూర్తి వివరాలతో కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశిస్తూ నోటీసులు జారీ చేశారు. న్యాయవాది విజయ్ గోపాల్ దాఖలు చేసిన రిట్ పిటిషన్ ఆధారంగా ఈ విచారణ సాగింది. చట్టసభ ఆమోదం లేకుండా కేవలం 8 జీవోల ఆధారంగా ప్రజాధనాన్ని ఉచిత పథకాలకు మళ్లించడం రాజ్యాంగ విరుద్ధమని పిటిషనర్ కోర్టుకు నివేదించారు. ఇది రాజ్యాంగంలోని ఆర్టికల్స్ 245, 246ల ఉల్లంఘన కిందికే వస్తుందని వాదించారు. చట్టపరమైన నిబంధనలు, శాసనసభ పర్యవేక్షణ లేకుండా ఇంత పెద్ద ఎత్తున నిధులను కేటాయించడం ప్రజాస్వామ్య సూత్రాలకు విరుద్ధమని పేర్కొంటూ, ఈ పథకాలకు సంబంధించిన జీవోలను రద్దు చేయాలని కోరారు. ఈ పిటిషన్ విచారణ సందర్భంగా రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, ప్రభుత్వ ప్రాధాన్యతలపై హైకోర్టు చేసిన వ్యాఖ్యలు రాజకీయ, సామాజిక వర్గాల్లో తీవ్ర చర్చకు దారితీశాయి. ఒకవైపు రాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకుపోతోందని, నిధుల సమీకరణ కోసం ప్రభుత్వ భూములను విక్రయించాల్సిన పరిస్థితి ఏర్పడిందని కోర్టు గుర్తు చేసింది. మరోవైపు ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు సకాలంలో అందడం లేదని, కాంట్రాక్టర్ల బిల్లులు, భూసేకరణకు సంబంధించిన పరిహారాలు

## స్నేహితుడి కుటుంబానికి రూ.11వేల ఆర్థికసాయం



అగ్నిధార న్యూస్ మహమ్మదాబాద్ గండీడ్:

మహమ్మదాబాద్ కష్టకాలంలో తోటి స్నేహితుడికి అండగా నిలుస్తూ గాధిర్యాల్ గ్రామానికి చెందిన,చిన్ననాటి స్నేహితుడి భార్య రుక్కమొల్ల అనిత అనారోగ్యముతో చనిపోవడం జరిగింది. విషయం తెలుసుకున్న 2009--10. పుట్టపహాడ్ పాఠశాల పదో తరగతి చదివిన టెన్త్ క్లాస్ బ్యాచ్ స్నేహితులు మానవత్వాన్ని చాటుకున్నారు. ఇటీవల సహచరుడు రుక్కముల కుటుంబంలో జరిగిన విషాదాన్ని తెలుసుకున్న స్నేహితులు స్వచ్ఛందంగా విరాళాలు సేకరించి రూ.11 వేల నగదును కుటుంబానికి ఆర్థిక సహాయంగా అందజేశారు. కష్టసమయంలో ఒకరికొకరు తోడుగా నిలవడమే నిజమైన స్నేహమని వారు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు జి చంద్రయ్య, మాజీ ఉపసర్పంచ్ బి. రామకృష్ణ,సూర్య రిపోర్టర్ అంజి,ఏఆర్ కానిస్టేబుల్ జి. శ్రీనివాసులు,టి.రాములు, కారబర్ బాల్‌రాజ్,కె. మహేందర్,టి.నరసింహులు, ఎన్.అంజలయ్యతో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఎస్ఎఫ్ఐ పిడి ఎస్ యూ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో విద్యా సంస్థల బంద్ విజయవంతం



అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)

ఎస్ ఎఫ్ ఐ పి డి ఎస్ యూ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా విద్యా సంస్థల బంద్ లో భాగంగా కల్వకుర్తి లో డిగ్రీ కళాశాల ప్రభుత్వ జూనియర్ కాలేజ్ పాఠశాలలు కాలేజ్ , డిగ్రీ కాలేజ్ లు లు బంద్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ, స్కాలర్షిప్, ఫీజు రీయంబర్స్మెంట్ విడుదల చేయాలని, ప్రైవేట్ కార్పొరేట్ స్కూళ్లలో ఫీజు నియంత్రణ చట్టం తీసుకురావాలని, విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు ముకురాల రామార్జున్, కార్తీక్,మోహన్ , అంజనేయిలు , అశోక్, ఇమ్రాన్, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి సీతక్కను మర్యాద పూర్వకంగా కలిసిన దోకూరి ప్రభాకర్ రెడ్డి



**గ్రామ అబివృద్ధికి అన్ని విధాలుగా సహకరించాలని విజ్ఞప్తి**

అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)

తలకొండపల్లి మండలం పడకల్ గ్రామ సమగ్ర అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వ సహకారం అందించాలని కోరుతూ గ్రామ సర్పంచ్ దోకూరి సునీత, దోకూరి ప్రభాకర్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా మరియు శిశు సంక్షేమ శాఖల మంత్రి సీతక్కను హైదరాబాద్‌లో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గ్రామంలో చేపట్టాల్సిన రహదారులు, మౌలిక వసతులు, తాగునీటి సదుపాయాలు, డ్రైనేజీ, ఇతర అభివృద్ధి పనులపై మంత్రికి వినతిపత్రం సమర్పించి, గ్రామ ప్రజల అవసరాలను వివరించారు. గ్రామ అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించి అవసరమైన సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. వారి వినతిపై స్పందించిన మంత్రి సీతక్క, గ్రామాల సమగ్ర అభివృద్ధే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. పడకల్ గ్రామానికి సంబంధించిన సమస్యలను అధికారుల ద్వారా పరిశీలించి, అభివృద్ధి పనులు వేగవంతంగా జరిగేలా తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆమె స్పష్టం చేశారు. మంత్రి సానుకూల స్పందన పట్ల సర్పంచ్ దోకూరి సునీత, దోకూరి ప్రభాకర్ రెడ్డి హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు. మంత్రి హామీతో పడకల్ గ్రామ అభివృద్ధికి కొత్త ఊపు వస్తుందనే ఆశాభావాన్ని వారు వ్యక్తం చేశారు.

## ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ సహాకారంతో మృతునీ కుటుంబానికి ఆర్థిక సహాయం

**బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్**

అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)

కల్వకుర్తి మండలంలోని గుండూర్ గ్రామానికి చెందిన బోడ ఎల్లప్ప అనారోగ్యంతో మరణించడం జరిగింది. ఈ విషయాన్ని గ్రామ బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు కార్మిక సంఘం అధ్యక్షుడు సూర్యప్రకాష్ రావు సర్పంచి అయిననేని లక్ష్మమ్మ,ద్వారా తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ మృతుడి కుటుంబానికి సానుభూతి



తెలుపుతూ ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్మిక సంఘం అధ్యక్షుడు, గ్రామ సర్పంచ్ సూర్యప్రకాష్ రావు,బిఆర్ఎస్ నాయకులు బండి లక్ష్మయ్య, నాగేంద్రం, రాజేందర్,మెంట నాగయ్య, డ్రైవర్ లక్ష్మయ్య, డ్రైవర్ ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రభంజనంగా మారిన సుంకిరెడ్డి మెగా ఉచిత కంటి వైద్య శిబిరం

**మూడు రోజులుగా 132 మందికి కంటి ఆపరేషన్ పూర్తి**
**సుశీకి రెడ్డి రాఘవేందర్ రెడ్డి నీ అభినందిస్తున్నా స్థానిక ప్రజలు**

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**

గత వారం రోజులుగా నిర్విరామ సేవలతో నిరుపేదలకు బాసటగా నిలుస్తున్న ఐక్యత ఫౌండేషన్ ఛైర్మన్ టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సేవా ప్రస్థానం అభినందనీయం ఏడు రోజులుగా నిర్విరామ సేవలు నేటితో ముగిసిన ఉచిత కంటి పరీక్షలు,ఆదివారం వరకు కొనసాగనున్న ఉచిత కంటి శుక్లాల ఆపరేషన్లు,ఏడు రోజులుగా శిబిరాన్ని 7,000 మందికిపైగా సందర్శించగా, 4,200 మందికిపైగా ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు,2,700 మందికిపైగా ఉచిత కంటి అద్దాలు పంపిణీ చేశారు,190 మంది కంటి శుక్లాల శస్త్రచికిత్సలకు ఎంపికయ్యారు,మూడు రోజులుగా 132 మంది కంటి శుక్లాల పేషెంట్లకు విజయవంతంగా ఆపరేషన్లు పూర్తి ఐక్యత ఫౌండేషన్ ఛైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు టాస్క్ సి.ఓ.ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సహకారంతో ప్రముఖ కంటి వైద్య నిపుణులు శంకర నేత్రాలయ, చెన్నై వైద్య బృందం వారిచే తలకొండపల్లిలోని శ్రీ దేవకి ఫంక్షన్ హాల్‌లో నిర్వహిస్తున్న మెగా ఉచిత కంటి వైద్య శిబిరం ఏడవ రోజుకు చేరుకుని విజయవంతంగా ఉచిత కంటి పరీక్షలను ప్రక్రియను పూర్తి చేసుకుంది,ఈ సందర్భంగా సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ నా మీద అపారమైన విశ్వాసంతో ఈ శిబిరానికి వచ్చిన ప్రజలకు హృదయపూర్వక కృతజ్ఞతలు,ఈ ఏడు రోజులుగా 7,000 మందికిపైగా ప్రజలు శిబిరాన్ని సందర్శించడం నాకు ఎంతో ఆనందంతో పాటు మరింత బాధ్యతను కూడా గుర్తు చేసింది, ప్రజలు చూపించిన ప్రేమ, ఆదరణ, నమ్మకమే నాకు ముందుకు నడిచే శక్తి,ఈ శిబిరం విజయానికి కారణం ప్రజల ఆశీర్వాదమే,ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఎవరూ వైద్యానికి దూరం కాకూడదనే ఆలోచనతోనే ఈ మెగా ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించాం,ఒక కుటుంబం కంటి వైద్యానికి ఆర్థిక ఇబ్బందులు ఉన్న పరిస్థితుల్లో వారికి ఉచితంగా కంటిచూపు అందిస్తే ఆ కుటుంబం మొత్తం ఆనందంగా ఉంటుంది,ఒక






తల్లి,తండ్రి లేదా వృద్ధుడికి మళ్లీ ప్రపంచాన్ని చూసే అవకాశం కల్పించడం కంటే గొప్ప సేవ మరొకటి ఉండదు,అదే మా లక్ష్యం,ఈ శిబిరంలో ఉచిత కంటి పరీక్షలు నేటితో ముగిసినప్పటికీ, ఆదివారం వరకు కంటి శుక్లాల శస్త్రచికిత్సలు కొనసాగుతాయి,ఎంపికైన ప్రతి ఒక్కరికీ అత్యున్నత ప్రమాణాలతో పూర్తిగా ఉచితంగా శస్త్రచికిత్సలు నిర్వహించి, అవసరమైన అద్దాలు, తదుపరి వైద్య సేవలు కూడా అందిస్తాం,ఐక్యత ఫౌండేషన్ ద్వారా ఆరోగ్యం, విద్య, ఉపాధి, నైపుణ్యాభివృద్ధి వంటి ప్రతి రంగంలో ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తాం,ప్రజల సంతోషమే మా విజయానికి కొలమానం,మీ ప్రేమ, ఆశీర్వాదాలు ఎల్లప్పుడూ ఇలాగే ఉండాలని కోరుకుంటూ... నిరుపేద ప్రజలకు తనవంతు ప్రయత్నంగా నిర్విరామ సేవలను ముందుకు సాగుతాను అని పేర్కొన్నారు,

**ఈరోజు ఏడవ రోజు వివరాలు**

దాదాపు 1,600 మందికిపైగా శిబిరాన్ని సందర్శించారు,860 మందికిపైగా ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు,590 మందికిపైగా ఉచిత కంటి అద్దాలు పంపిణీ చేశారు, 11 మంది కంటి శుక్లాల శస్త్రచికిత్సలకు ఎంపికయ్యారు,మూడవ రోజు కొనసాగిన శస్త్రచికిత్సల్లో మరో 33 మంది పేషెంట్లకు విజయవంతంగా కంటి శుక్లాల ఆపరేషన్లు పూర్తి చేశారు, శిబిరాన్ని సందర్శించిన పలువురు ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ, సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ప్రజా సేవకు కొత్త అర్థాన్ని తీసుకొచ్చారు,నేడు వేలాది మంది ప్రజలు స్వచ్ఛందంగా ఈ శిబిరానికి తరలివస్తుండటమే ఆయనపై ప్రజలకు ఉన్న విశ్వాసానికి నిదర్శనం, నిరుపేదలకు ఉచితంగా నాణ్యమైన కంటి పరీక్షలు, కంటి అద్దాలు, శుక్లాల శస్త్రచికిత్సలు అందించడం నిజంగా అభినందనీయమైన విషయం, సాధారణ ప్రజలు పెద్ద నగరాలకు వెళ్లి వేల రూపాయలు ఖర్చు చేసి పొందే వైద్య సేవలను వారి గ్రామానికి తీసుకువచ్చి పూర్తిగా ఉచితంగా అందించడం గొప్ప సేవ,ఏడు రోజులుగా ఒక్కరోజు కూడా విరామం లేకుండా వేలాది మంది ప్రజలకు సేవలు అందిస్తూ, కంటి వెలుగును ప్రసాదిస్తున్న ఈ మహోన్నత కార్యక్రమం సమాజానికి ఆదర్శంగా నిలుస్తోంది, సేవ అంటే కేవలం మాటల్లో కాకుండా చేతల్లో చూపిస్తున్న సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ని ప్రతి ఒక్కరూ అభినందించాల్సిన అవసరం ఉంది, ఇలాంటి సేవా కార్యక్రమాలు ప్రజలకు ఎంతో ఉపయోగపడుతున్నాయి, భవిష్యత్తులో కూడా ఇదే సేవా స్ఫూర్తితో మరిన్ని ఆరోగ్య, విద్య, ఉపాధి కార్యక్రమాలను నిర్వహిస్తూ ప్రజలకు అండగా నిలవాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నాం అని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి శ్రీనివాస్ యాదవ్, జూలపల్లి సర్పంచ్ కడారి శేఖర్ యాదవ్,సర్పంచ్ లు వెంకటేష్, ధర్మ, శ్రీనివాస్, మల్లేష్,కళ్యాణ్ నాయక్,ఉప సర్పంచ్ లు యాదగిరి,విజయ్ కుమార్, రమేష్ యాదవ్, రమేష్ నాయక్,సీనియర్ నాయకులు ఐక్యత ఫౌండేషన్ సభ్యులు రచ్చ శ్రీరాములు, విజయ్ కుమార్, రఘు, యాదయ్య, మల్లేష్, శ్రీపతి, శేఖర్, శ్రీను, భాస్కర్, సాయి కిరణ్, శంకర నేత్రాలయ వైద్య బృందం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఓసీపీ-3లో ఓబీ తరలింపులో అక్రమాలు జరిగాయంటూ ఫిర్యాదు

**వి9 సంస్థపై విజిలెన్స్ విచారణ జరిపించాలని డిమాండ్**

**అగ్నిధార న్యూస్,( రామగుండం):**

రామగుండం ఏరియా-2 పరిధిలోని ఓసీపీ-3లో ఓబీ (ఓవర్ బర్డెన్) మట్టి తరలింపులో భారీ అక్రమాలు చోటుచేసుకున్నాయని ఆరోపిస్తూ ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షుడు మద్దెల దినేష్ డీజీఎంఎస్, సింగరేణి సీఎండీ, విజిలెన్స్ అధికారులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, ఓసీపీ-3 ఫేజ్-2లో టెండర్ నిబంధనల ప్రకారం ఓబీ మట్టిని 4.5 కిలోమీటర్ల దూరంలోని ఎక్స్‌టర్నల్ డంప్‌యార్డుకు తరలించాల్సి ఉండగా, వి9 కాంట్రాక్ట్ సంస్థ కేవలం 400 మీటర్ల దూరంలోని ఇంటర్నల్ డంప్‌యార్డులోనే డంపింగ్ చేస్తోందని ఆరోపించారు. ఇంటర్నల్ డంపింగ్‌ను ఎక్స్‌టర్నల్‌గా చూపిస్తూ సంస్థకు నష్టం కలిగిస్తున్నారని



పేర్కొన్నారు. ఈ విధానంతో డీజిల్, రవాణా, నిర్వహణ ఖర్చుల పేరుతో సింగరేణికి రూ.15 నుంచి రూ.20 కోట్ల వరకు నష్టం వాటిల్లే అవకాశం ఉందని ఆరోపించారు. ఈ వ్యవహారానికి కొందరు స్థానిక అధికారులు సహకరిస్తున్నారని కూడా ఆయన పేర్కొన్నారు. వి9 సంస్థపై సమగ్ర విజిలెన్స్ విచారణ జరిపి, అక్రమాలు నిర్ధారణ అయితే సంస్థను బ్లాక్‌లిస్ట్‌లో చేర్చాలని, బాధ్యులైన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే వి9 సంస్థలో పనిచేస్తున్న డ్రైవర్లకు సకాలంలో వేతనాలు చెల్లించడం లేదని, కనీస సౌకర్యాలు, ఉద్యోగ భద్రత కల్పించడం లేదని ఆరోపించారు. సింగరేణి యాజమాన్యం వెంటనే స్పందించి ఆరోపణలపై సమగ్ర విచారణ చేపట్టి, సంస్థకు జరిగిన నష్టాన్ని బాధ్యుల నుంచి రికవరీ చేయాలని, లేనిపక్షంలో న్యాయపోరాటం చేపడతామని మద్దెల దినేష్ హెచ్చరించారు.

# ఆయిల్ పామ్ సాగుపై రైతులకు విజ్ఞాన యాత్ర

**అగ్ని ధార న్యూస్ సంగారెడ్డి**

ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో ఆయిల్ పామ్ సాగుపై ఆసక్తి ఉన్న రైతులకు విజ్ఞాన యాత్రను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా సంగారెడ్డి జిల్లాలోని వివిధ మండలాలకు చెందిన 22 మంది రైతులను ఖమ్మం జిల్లా, కొనిజర్ల మండలంలోని ఆయిల్ పామ్ తోటల సందర్శనకు గోద్రెజ్ ఆగ్రోవెట్ సంస్థ సహకారంతో తీసుకువెళ్లారు.

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న జాతీయ ఆయిల్ పామ్ మిషన్ ( ఎన్ ఎమ్ ఈ ఓ - ఓ పి ) కార్యక్రమంలో భాగంగా రైతులకు ఆయిల్ పామ్ సాగుపై క్షేత్రస్థాయి అవగాహన కల్పించడం, శాస్త్రీయ సాగు పద్ధతులను పరిచయం చేయడం మరియు ఇతర ప్రాంతాల్లో విజయవంతంగా సాగు చేస్తున్న రైతుల అనుభవాలను తెలుసుకునే అవకాశాన్ని కల్పించడం ఈ విజ్ఞాన యాత్ర ముఖ్య ఉద్దేశ్యం. ఈ సందర్భంగా రైతులు ఆయిల్ పామ్ తోటలను ప్రత్యక్షంగా సందర్శించి మొక్కల పెంపకం, తోటల నిర్వహణ, ఎరువుల యాజమాన్యం, నీటి నిర్వహణ, పంట సంరక్షణ, దిగుబడులు, తాజా పండ్ల గుత్తుల ( ఎఫ్ ఎఫ్ బి ) కోత, రవాణా, ప్రాసెసింగ్ మరియు మార్కెటింగ్ అంశాలపై క్షేత్రస్థాయిలో అవగాహన పొందారు. అదేవిధంగా, ఆయిల్ పామ్ సాగు చేస్తున్న రైతులతో ముఖాముఖిగా సమావేశమై, వారు అనుసరిస్తున్న సాగు పద్ధతులు, నిర్వహణ విధానాలు, పంట ద్వారా పొందుతున్న ఆదాయం, ఎదురైన సమస్యలు మరియు వాటి పరిష్కారాల గురించి తెలుసుకున్నారు. ఈ పరస్పర చర్చలు రైతుల్లో ఆయిల్ పామ్ సాగుపై మరింత నమ్మకాన్ని



పెంపొందించాయి. విజ్ఞాన యాత్రను ఉద్యాన అధికారి శ్రీమతి కె. మౌనికా రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఆయిల్ పామ్ దీర్ఘకాలికంగా స్థిరమైన ఆదాయాన్ని అందించే వాణిజ్య పంట అని, ప్రభుత్వం ఎన్‌ఎంఈఓ - ఓ పి పథకం ద్వారా అందిస్తున్న ప్రోత్సాహకాలు మరియు సబ్సిడీలను రైతులు సద్వినియోగం చేసుకుని ఆయిల్ పామ్ సాగును విస్తరించాలని సూచించారు. అలాగే శాస్త్రీయ పద్ధతులు పాటించడం ద్వారా అధిక దిగుబడులు సాధించి మంచి ఆదాయాన్ని పొందవచ్చని రైతులకు వివరించారు.

ఈ కార్యక్రమంలో ఉద్యాన అధికారి శ్రీమతి కె. మౌనికా రెడ్డి, గోద్రెజ్ ఆగ్రోవెట్ సంస్థ ఏజీఎం శ్రీ ఈశ్వర్ రెడ్డి, సంస్థ ప్రతినిధులు మరియు సంగారెడ్డి జిల్లాలోని వివిధ మండలాలకు చెందిన ఆయిల్ పామ్ సాగుపై ఆసక్తి గల రైతులు పాల్గొన్నారు.

## జవహర్ నవోదయ 6వ తరగతి ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం




**జూలై 31లోపు ఆన్‌లైన్‌లో ఉచితంగా నమోదు చేసుకోవాలి**
**వటేం జవహర్ నవోదయ విద్యాలయం ప్రిన్సిపాల్ డి. పూర్ణిమ**

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**

నాగర్‌కర్నూల్, 2027--28 విద్యా సంవత్సరానికి జవహర్ నవోదయ విద్యాలయాల్లో 6వ తరగతి ప్రవేశాల కోసం నిర్వహించే జవహర్ నవోదయ విద్యాలయ ఎంపిక పరీక్ష 2027 కు ఆన్‌లైన్ దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు నాగర్‌కర్నూల్ జిల్లా వట్టెం జవహర్ నవోదయ విద్యాలయం ప్రిన్సిపాల్ డి. పూర్ణిమ తెలిపారు. నాగర్‌కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని నాగర్‌కర్నూల్, వనపర్తి, జోగులాంబ గద్వాల జిల్లాల్లోని మొత్తం 47 మండలాలకు చెందిన ప్రభుత్వ, ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలల్లో ప్రస్తుతం 5వ తరగతి చదువుతున్న అర్హులైన విద్యార్థులు ఈ ప్రవేశ పరీక్షకు దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. దరఖాస్తుల సమర్పణకు జూలై 31, 2026 చివరి తేదీ కాగా, జవహర్ నవోదయ విద్యాలయ ఎంపిక పరీక్ష 2027 ను నవంబర్ 28, 2026న ఆయా జిల్లాల్లో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాల్లో నిర్వహించనున్నట్లు వెల్లడించారు. విద్యార్థులు నవోదయ విద్యాలయ సమితి అధికారిక వెబ్‌సైట్ల ద్వారా ఉచితంగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. అర్హులైన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని గడువులోగా నమోదు చేసుకోవాలని సూచించారు. అదేవిధంగా నాగర్‌కర్నూల్, వనపర్తి, జోగులాంబ గద్వాల జిల్లాల ప్రభుత్వ, ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, ప్రజాప్రతినిధులు, విద్యాశాఖ అధికారులు ఈ సమాచారాన్ని విస్తృతంగా ప్రచారం చేసి అర్హులైన విద్యార్థులు అధిక సంఖ్యలో దరఖాస్తు చేసుకునేలా సహకరించాలని ప్రిన్సిపాల్ డి. పూర్ణిమ విజ్ఞప్తి చేశారు.

## ఎస్ఐఆర్ ప్రక్రియను పరిశీలించిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**

తలకొండపల్లి మండలం మెదక్ పల్లి గ్రామంలోని 41 బూత్ లో ఎస్ ఐ ఆర్ ప్రక్రియను పరిశీలిశీ చిన స్థానిక శాసనసభ్యులు కసి రెడ్డి నారాయణ రెడ్డి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,గ్రామంలో, ప్రతి ఒక్కరూ ఓటు హక్కు దరఖాస్తు చేసుకోవాలి అని ఎస్ ఐ ఆర్ ప్రక్రియ లో పాల్గొని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో,తలకొండపల్లి మండల అధ్యక్షుడు కాసు శ్రీనివాస్ రెడ్డి,గ్రామ సర్పంచ్ రమేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యట నరసింహ ముదిరాజ్, ఆమనగల్ మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ గూడూరు భాస్కర్ రెడ్డి , వీరన్న పల్లి సర్పంచ్ రామ్ లక్ష్మణ్, బి ఎల్ వో జయమ్మ బి.ఎల్.ఎ టి రాజు, బి ఎల్ ఏ సుప్రవైజర్ ఎం,ఏ, అజీజ్, బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు లట్టుపల్లి రమాదేవి, నాయకులు ఏ భగవాన్ రెడ్డి, కసిరెడ్డి విజేందర్ రెడ్డి, నరేందర్ గౌడ్, అవంచ నర్సింహారెడ్డి, మాజీ సర్పంచ్ కాడ మోని శ్రీశైలం ముదిరాజ్, మెరిగే గోపాల్ ముదిరాజ్, రాజేందర్ నాయక్, గ్రామ నాయకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రత ఆరోగ్యానికి రక్ష పోసానిపల్లి రాజు సర్పంచ్ ,తిమ్మాపూర్



**అగ్నిధార న్యూస్ సిద్దిపేట జిల్లా సిద్దిపేట జిల్లా**

జగదేవ పూర్ మండలం తిమ్మాపూర్ గ్రామంలో గజ్వేల్ డివిజన్ ఎపెడమిక్ సెల్ ఆధ్వర్యంలో ఫ్రైడే ఫ్రైడే కార్యక్రమం ప్రాథమిక పాఠశాల నుండి గ్రామబొడ్రాయి వరకు, అంగన్వాడి కేంద్రం నుండి ఎస్సీ కమ్యూనిటీ హాల్ వరకు, గ్రామపంచాయతీ నుండి రేషన్ షాపు డీలర్ ఇంటి వరకు, దేవసాని పోశయ్య ఇంటి నుండి దేవసాని ప్రభాకర్ హోటల్ వరకు, ఇంటింటికి ఇంటింటికి తిరిగి ఆరోగ్య విద్య, పరిసరాల పరిశుభ్రత మురికి నీటినిల్వలు, దోమల నివారణ, అంశములపై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పోసానిపల్లి రాజు మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత ఆరోగ్యానికి రక్ష అన్నారు. మనము నివసించే ఇంటి చుట్టూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మురుగునీటి గుంటలు లేకుండా దోమలు ఇంటిలోకి రాకుండా మెష్ జాలీలను అమర్చుకోవాలని ఇంటి పరిసరాలలో నిలువ నీటి గుంటలు, చెత్తాచెదారము పనికిరాని వస్తువులను ఎప్పటికప్పుడు తొలగించుకోవాలని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, దోమల నివారణ చర్యలు చేపట్టాలని ప్రజలకు అవగాహన కల్పించారు. దోమకాటు ప్రాణానికే ముప్పు అని హెచ్చరించారు. గత సంవత్సరము మన గ్రామంలో దోమల వల్ల విష జ్వరాలు వచ్చి డెంగ్యూ మహమ్మారితో చాలామందినీ కోల్పోయామని ఈ సంవత్సరము అలాంటి ప్రాణహాని లేకుండా మనమందరము ముందు జాగ్రత్తలు తీసుకొని మన ప్రాణాలకు మనమే బాధ్యులమని పిలుపునిచ్చారు. మురికి కాలువలను, ఇంటిలో కూలర్స్ ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలని, వేడి ఆహార పదార్థాలను తినాలని, శుభ్రమైన నీటిని, ఉతికిన దుస్తులు ధరించలని మన మన ఇంటిని, మన చుట్టూ పరిసరాలను, పరిశుభ్రంగా ఉంచినప్పుడే మన కుటుంబ సభ్యులందరూ సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అక్కరాజు నాగరాజు, గజ్వేల్ డిప్యూటీ ఆఫీస్ సి. హెచ్. ఓ. యాదగిరిరావు సబ్ యూనిట్ ఆఫీసర్ బి. శ్రీనివాస్ ఎం.పీ.హెచ్.ఈ.ఓ. మల్లికార్జున్, హెల్త్ అసిస్టెంట్ దేవసాని వాసుదేవ్ , దుర్గ గౌడ్ స్థానిక ఏఎన్ఎం రజిత, ఆశ వర్కర్ ఉమారాణి, విలేజ్ పంచాయతీ సెక్రటరీ ఉప్పల భానుచందర్, విలేజ్ హెల్పర్ మురళి శానిటేషన్ సిబ్బంది నర్సింలు, కనకయ్య, రవి, భారతమ్మ ,మల్లమ్మ, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బొంకూరి శంకర్ జన్మదిన వేడుకలు





**విద్యార్థులకు విద్యా కిట్ల పంపిణీ --**
**25 మంది ఉద్యోగుల స్వచ్ఛంద రక్తదానం --**
**హరితహారం -- అనాథాశ్రమం, అంగన్‌వాడీ కేంద్రాల్లో సేవా కార్యక్రమాలు**

**అగ్నిధారన్యూస్ పెద్దపల్లి**

శుక్రవారం పెద్దపల్లి జిల్లా టీఎన్‌జీఓస్ అధ్యక్షులు బొంకూరి శంకర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. జిల్లా టీఎన్‌జీఓస్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు ఘనంగా చేపట్టారు. ఉద్యోగుల సంక్షేమంతో పాటు సామాజిక బాధ్యతను చాటిచెప్పేలా నిర్వహించిన ఈ కార్యక్రమాలకు ఉద్యోగులు, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు, వివిధ విభాగాల అధికారులు పాల్గొని శుభాకాంక్షలు అభినందనలు తెలిపారు.

పెద్దపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థులకు విద్యా కిట్ల పంపిణీ . జిల్లా ప్రధాన కార్యదర్శి అయ్యరెడ్డి సందీప్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి మండల విద్యాధికారి ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.విద్యార్థులకు విద్యా కిట్‌లో రైటింగ్ ప్యాడ్, పెద్ద స్కేల్, సమాచారంతో కూడిన టేబుల్స్ పుస్తకం, స్కెచ్ పెన్ ప్యాకెట్, పెన్సిల్ పౌచ్, రెండు పెన్సిల్లు, బ్లూ పెన్, రెడ్ పెన్, షార్పనర్, ఎరేజర్ తదితర విద్యా సామగ్రిని అందజేశారు.

ఈ సందర్భంగా మండల విద్యాధికారి సురేంద్ర కుమార్ మాట్లాడుతూ, ఉద్యోగుల సంఘం విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని ఇలాంటి విద్యా సహాయ కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని, ఇది ఇతర సంస్థలకు కూడా ఆదర్శంగా నిలుస్తుందని కొనియాడారు.జిల్లా ప్రధాన కార్యదర్శి అయి రెడ్డి సందీప్ రెడ్డి మాట్లాడుతూ, బొంకూరి శంకర్ జన్మదినాన్ని కేవలం వేడుకలకే పరిమితం చేయకుండా సమాజానికి ఉపయోగపడే సేవా కార్యక్రమాల రూపంలో నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. “ఉద్యోగుల సంక్షేమమే కాకుండా సమాజ సంక్షేమం కూడా టీఎన్‌జీఓస్ బాధ్యతగా భావిస్తోంది. నేటి చిన్నారులే రేపటి భారతదేశ భవిష్యత్తు. పెద్దపల్లి జిల్లా పేరు రాష్ట్ర, జాతీయ స్థాయిలో వెలిగేలా ఈ పిల్లలు ఎదగాలని మా ఆకాంక్ష. అందుకే విద్యకు తోడ్పాటుగా ఈ విద్యా కిట్లను అందిస్తున్నాం” అని పేర్కొన్నారు.అనంతరం ఐడీఓసీ కాంప్లెక్స్‌లోని శ్రీ వెంకటేశ్వర కళ్యాణ మండపంలో నిర్వహించిన మెగా స్వచ్ఛంద రక్తదాన శిబిరంలో 25 మంది ప్రభుత్వ ఉద్యోగులు స్వచ్ఛందంగా రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలిచారు. సమాజానికి అవసరమైన సమయంలో రక్తదానం చేయడం గొప్ప మానవతా సేవ అని పలువురు అభిప్రాయపడ్డారు.

**హరితహారం కార్యక్రమం**

పర్యావరణ పరిరక్షణలో భాగంగా హరిత పెద్దపల్లి కార్యక్రమాన్ని నిర్వహించి మొక్కలు నాటారు. ప్రతి ఉద్యోగి కనీసం ఒక మొక్కను నాటి దానిని సంరక్షించాలని పిలుపునిచ్చారు.

**గోదావరిఖనిలో సేవా కార్యక్రమాలు**

గోదావరిఖనిలోని అమ్మ పరివార్ అనాథాశ్రమంలో చిన్నారులకు అవసరమైన వస్తువులను అందజేసి వారితో ఆప్యాయంగా గడిపారు. అదేవిధంగా పలు అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు స్కూల్ బ్యాగులను పంపిణీ చేసి సామాజిక సేవకు మరో మంచి ఉదాహరణగా నిలిచారు.

**ఘనంగా జన్మదిన వేడుకలు**

మధ్యాహ్నం జిల్లా టీఎన్‌జీఓస్ నాయకులు, ఉద్యోగులు, అభిమానుల సమక్షంలో బొంకూరి శంకర్ జన్మదిన వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు. భారీ కేక్‌ను కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేసారు. అనంతరం ఉద్యోగులస్తులందరికీ రుచికరమైన భోజన కార్యక్రమం నిర్వహించారు.

**సమాజ సేవే నిజమైన సంబరాలు : బొంకూరి శంకర్**

ఈ సందర్భంగా బొంకూరి శంకర్ మాట్లాడుతూ, “నా జన్మదినాన్ని ఇంత అర్థవంతంగా, సేవా కార్యక్రమాలతో నిర్వహించడం నాకు ఎంతో ఆనందాన్ని కలిగించింది. ఉద్యోగుల సంక్షేమంతో పాటు సమాజ సంక్షేమాన్ని కూడా టీఎన్‌జీఓస్ తన బాధ్యతగా తీసుకోవడం గర్వకారణం. విద్యార్థులకు విద్యా సహాయం, రక్తదానం, హరితహారం, అనాథాశ్రమాలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో సేవా కార్యక్రమాలు నిర్వహించడం ఎంతో సంతృప్తినిచ్చింది. ఇలాంటి కార్యక్రమాలు ప్రతి సంవత్సరం మరింత విస్తృతంగా కొనసాగాలని కోరుకుంటున్నాను” అని అన్నారు.

**జిల్లా ప్రధాన కార్యదర్శి అయ్యరెడ్డి సందీప్ రెడ్డి మాట్లాడుతూ...**

“మా ప్రియతమ జిల్లా అధ్యక్షులు బొంకూరి శంకర్ అన్న జన్మదినాన్ని కేవలం శుభాకాంక్షలకే పరిమితం చేయకుండా, సమాజానికి ఉపయోగపడే సేవా కార్యక్రమాల ద్వారా నిర్వహించడం మాకు ఎంతో ఆనందంగా ఉంది. ఉద్యోగుల సంక్షేమంతో పాటు సమాజ సంక్షేమం కూడా టీఎన్‌జీఓస్ బాధ్యత అనే భావనతోనే ఈ కార్యక్రమాలను చేపట్టాం.

ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు విద్యా కిట్ల పంపిణీతో ప్రారంభమైన కార్యక్రమాలు, స్వచ్ఛంద రక్తదాన శిబిరం, హరితహారం, అనాథ చిన్నారులు మరియు అంగన్‌వాడీ పిల్లలకు అవసరమైన సామగ్రి పంపిణీ వరకు విజయవంతంగా కొనసాగాయి. ఈ సేవా కార్యక్రమాలకు జిల్లా వ్యాప్తంగా అన్ని శాఖల ఉద్యోగులు, అనుబంధ సంఘాలు, ఉపాధ్యాయులు, అధికారులు, టీఎన్‌జీఓస్ సభ్యులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సహకరించడం ఎంతో సంతోషాన్ని కలిగించింది అన్నారు.ఈ కార్యక్రమాల్లో టీఎన్‌జీఓస్ జిల్లా కోశాధికారి కొమురయ్య, జిల్లా సంఘ బాధ్యులు శ్రీనివాస్, మహేందర్ రెడ్డి, స్వప్న కుమారి, ప్రవీణ్, శ్రీధర్, రమేష్, సరిత, అంజయ్య, నిశాంత్ రావు, స్వప్న, శివ,టీఎన్‌జీఓస్ గ్రామీణ సంఘం అధ్యక్షుడు అమరేందర్ రెడ్డి, కార్యదర్శి ప్రేమ్ సాగర్ మరియు వారి సంఘ సభ్యులు, పట్టణ సంఘం అధ్యక్షుడు పురుషోత్తం రెడ్డి మరియు వారి సంఘ సభ్యులు, సుల్తానాబాద్ యూనిట్ అధ్యక్షురాలు భాగ్యమ్మ, కార్యదర్శి రాజిరెడ్డి మరియు వారి సంఘ సభ్యులు, రామగుండం యూనిట్ అధ్యక్షుడు జగన్, జిల్లా మాజీ జిల్లా కార్యదర్శి సందీప్ రావు, మంథని సంఘం కార్యదర్శి పవన్ రావు వారి సంఘ సభ్యులు, పీఓ ఫోరం ప్రతినిధులు మహేందర్ రెడ్డి, ఉస్మాన్, రామ్ కుమార్, మాజీ పీఏఓ ప్రభాకర్గారు, ట్రెజరీ ఫోరం ప్రతినిధులు గంగా రెడ్డి, సంతోష్, శ్రీనివాస్, ప్రేమ్ సాగర్, స్వప్న కుమారి, మనెమ్మ, రవి, దివ్య, శ్యాం కుమార్, మెడికల్ ఫోరం ప్రతినిధులు ప్రవీణ్, లక్ష్మణ్, రాజేశం, మధు, శ్రీనివాసులు, వెటరినరీ ప్రతినిధులు అధ్యక్షుడు రాజేందర్, కార్యదర్శి సాదిక్ వారి సంఘ సభ్యులు, అదేవిధంగా ఇరిగేషన్ శాఖ నుంచి అధిక సంఖ్యలో ఉద్యోగులు పాల్గొన్నారు. సీపీఓ, రెవెన్యూ, వ్యవసాయ (అగ్రికల్చర్) ఫోరం, వివిధ శాఖల ఉద్యోగ సంఘాల నాయకులు, శంకరన్న అభిమాన సంఘం సభ్యులు కూడా పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాలను విజయవంతం చేశారు.

# వడివడిగా మూసి ప్రక్షాళన అడుగులు



**హైదరాబాద్ :** హైదరాబాద్ రూపురేఖలను మార్చే ప్రతిష్టాత్మక మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టుకు తెలంగాణ ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ప్రాజెక్టు తొలి విడత పనుల కోసం రూ. 7,345.12 కోట్ల పరిపాలనా అనుమతులు మంజూరు చేస్తూ పురపాలక శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నిధులలో ఏషియన్ డెవలప్‌మెంట్ బ్యాంక్ నుంచి రూ. 4,500 కోట్ల రుణం తీసుకోనుండగా.. మిగిలిన రూ. 2,845.12 కోట్లను రాష్ట్ర ప్రభుత్వమే గ్రాంట్ రూపంలో భరించనుంది. ఈ బడ్జెట్‌లో భూసేకరణ ఖర్చులను మినహాయించారు. ఈ పనులను ఈపీసీ విధానంలో చేపట్టనున్నారు.హైదరాబాద్ నగరాన్ని అంతర్జాతీయ నగరాల సరసన నిలిపేందుకు తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మూసీ నది పునరుజ్జీవన ప్రాజెక్టులో కీలక ముందడుగు పడింది. ఈ మెగా ప్రాజెక్టు పరిధిలోని ప్రాధాన్యతా ప్రాంతాల అభివృద్ధి కోసం రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ రూ. 7,345.12 కోట్ల భారీ బడ్జెట్‌కు పరిపాలనా అనుమతులు మంజూరు చేస్తూ అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. ప్రభుత్వ తాజా నిర్ణయంతో సుదీర్ఘ కాలంగా ప్రతిపాదనల దశలో ఉన్న మూసీ సుందరీకరణ, పునరుజ్జీవన పనులు త్వరలోనే క్షేత్రస్థాయిలో వేగవంతం కానున్నాయి. అయితే, ఈ కేటాయించిన నిధులలో కేవలం అభివృద్ధి పనుల వ్యయం మాత్రమే ఉందని భూసేకరణ ఖర్చులను ఇందులో చేర్చలేదని అధికారులు స్పష్టం చేశారు. భూసేకరణకు సంబంధించిన నిధులను ప్రభుత్వం విడిగా కేటాయించనుంది.ఈ భారీ ప్రాజెక్టు మొదటి విడతలో భాగంగా జోన్-1ం, జోన్-1ః పరిధిలోని ప్రాంతాలను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దనున్నారు. జోన్-1ం కింద హిమాయత్‌సాగర్ నుంచి బాపూఘాట్ వరకు ఉన్న నదీ తీరాన్ని, అలాగే జోన్-1ః కింద ఉస్మాన్‌సాగర్ నుంచి బాపూఘాట్ వరకు ఉన్న పరివాహక ప్రాంతాలను అనుసంధానిస్తూ అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి పనులు చేపట్టనున్నారు. నదిలోకి మురుగునీరు చేరకుండా అడ్డుకట్ట వేయడం, నదీ తీరాల వెంబడి పచ్చదనం పెంపొందించడం, పర్యాటక ప్రాంతాలుగా మలచడం, అవసరమైన మౌలిక వసతుల కల్పన ఈ పనుల్లో ప్రధాన భాగం కానున్నాయి. హైదరాబాదీయులకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించడమే లక్ష్యంగా ఈ జోన్లను ముస్తాబు చేయనున్నారు.ఈ మెగా ప్రాజెక్టుకు అవసరమయ్యే భారీ ఆర్థిక వనరులను సమకూర్చుకునేందుకు ప్రభుత్వం వ్యూహాత్మకంగా అడుగులు వేసింది. మొత్తం రూ. 7,345.12 కోట్ల అంచనా వ్యయంలో సింహభాగాన్ని అంతర్జాతీయ సంస్థల నుంచి సేకరిస్తోంది. దీని కోసం ఏషియన్ డెవలప్‌మెంట్ బ్యాంక్ నుంచి రూ. 4,500 కోట్ల భారీ రుణాన్ని తీసుకోనున్నారు. ఈ మేరకు సంప్రదింపులు తుది దశకు చేరాయి. ఇక మిగిలిన రూ. 2,845.12 కోట్ల నిధులను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వమే బడ్జెట్ నుంచి గ్రాంట్ రూపంలో స్వయంగా భరించనుంది. ఈ నిధుల సమీకరణతో ప్రాజెక్టుకు ఎలాంటి ఆర్థిక అడ్డంకులు లేకుండా పనులు సాఫీగా సాగడానికి మార్గం సుగమమైంది.ప్రాజెక్టు నిర్మాణంలో పారదర్శకత, వేగం పెంచేందుకు గాను ఈ పనులను పూర్తిగా ఈపీసీ మోడ్‌లో నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ విధానం వల్ల కాంట్రాక్ట్ పొందిన సంస్థే డిజైనింగ్, మెటీరియల్ సేకరణ, నిర్మాణ బాధ్యతలను సకాలంలో పూర్తి చేయాల్సి ఉంటుంది. హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీతో పాటు అర్బన్ డెవలప్‌మెంట్ విభాగం సంయుక్తంగా ఈ పనుల టెండర్లు, తదుపరి చర్యలను పర్యవేక్షించనున్నాయి. రాబోయే రోజుల్లో మూసీ నది సరికొత్త రూపురేఖలతో హైదరాబాద్‌కే ప్రధాన ఆకర్షణగా నిలవబోతోంది.

## ఇటిక్యాల లో శ్రీ పెద్దమ్మ తల్లి దుర్గమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట మహోత్సవలకు హాజరైన నర్సారెడ్డి



**అగ్నిధార న్యూస్ సిద్దిపేట జిల్లా**

గజ్వేల్ నియోజకవర్గం జగదేవపూర్ మండలం ఇటిక్యాల గ్రామంలో శ్రీ దుర్గమ్మ తల్లి , పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి విచ్చేసి మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి ప్రత్యేక పూజా కార్యక్రమంలో హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలందరిపైన ఆ గ్రామ దేవతల చల్లని చూపు ఉండాలని ఆకాంక్షిస్తూ గ్రామస్థులకు శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలోమాజీ జడ్పీటీసీ చెరుకు లక్ష్మారెడ్డి మాజీ ఎంపీటీసీ అయూబ్ ,ఏఎంసీ చైర్మన్ నరేందర్ రెడ్డి , కేశిరెడ్డి రవీందర్ రెడ్డి దయాకర్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఇమ్మడి శివలక్ష్మి జహంగీర్ మండల కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షులు కొంపెల్లి కరుణాకర్ కొత్త శ్రీనివాస్ రెడ్డి,రాగుల రాజు ముదిరాజ్,చిక్కుడు సుధాకర్ వివిధ గ్రామ సర్పంచ్లు మండల నాయకులు , ఇటిక్యాల గ్రామ కాంగ్రెస్ లీడర్లు ఎన్ ఐలయ్య, కె కుమార్, ప్రవీణ్ గౌడ్,ం. ప్రశాంత్, కే సందీప్, కె సాయి, బి మల్లేష్, జి మల్లేష్,టీ సంతోష్, ఎం ప్రవీణ్, ఎండీ ఉమర్, టీ బాల మల్లయ్య టీ కనకరాజు, అజయ్,బి కుమార్, డి కిరణ్ మొదలగు వారు పాల్గొన్నరు

## బి జి వెంకటాపూర్ గ్రామంలో బాలవికాస సంచల సంస్థ ఆధ్వర్యంలో గ్రామ సభ



**అగ్నిధార న్యూస్ సిద్దిపేట జిల్లా**

గజ్వేల్ నియోజకవర్గం వెంకటాపూర్ (బి.జి) గ్రామంలో ఘనంగా గ్రామసభ నిర్వహణ, జగదేవపూర్ మండలం, వెంకటాపూర్ (బి.జి) గ్రామంలో బాలవికాస సంచల సంస్థ సారథ్యంలో గ్రామ సర్పంచ్ పరమేశ్వర్ అధ్యక్షతన గ్రామసభ కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ గ్రామసభలో గ్రామ అభివృద్ధికి సంబంధించిన పలు ముఖ్యమైన అంశాలపై విస్తృతంగా చర్చించారు.ముఖ్యంగా పర్యావరణ పరిరక్షణ పారిశుద్ధ్య కమిటీ ఆధ్వర్యంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. రానున్న కాలంలో కమిటీ సభ్యులందరూ బాధ్యతగా చెట్లను నాటి, వాటి సంరక్షణ బాధ్యతను కూడా తీసుకోవాలని సూచించారు. అలాగే ప్లాస్టిక్ రహిత సమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ పరమేశ్వర్ మాట్లాడుతూ, గ్రామ ప్రజలందరి సమిష్టి సహకారం మరియు భాగస్వామ్యంతో వెంకటాపూర్ (బి.జి) గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుకుందామని పిలుపునిచ్చారు. గ్రామ అభివృద్ధి, పారిశుద్ధ్యం, పర్యావరణ పరిరక్షణ వంటి అంశాల్లో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బాబు, వార్డు సభ్యులు మాధవి, కనకమ్మ, బాలమణి, బాలరాజు, రవి, యాదగిరి, సుధాకర్ పారిశుద్ధ్య కమిటీ, వాటర్ నిర్వహణ కమిటీ, సమస్యల పరిష్కార కమిటీ, మహిళా కమిటీ, రైతు కమిటీ, విద్యా కమిటీ, యూత్ కమిటీ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు హాజరయ్యారు.

## జగదేవపూర్ గ్రామపంచాయతీ లో ఎస్ ఐ ఆర్ పై అవగాహన కార్యక్రమం



**జగదేవపూర్ తహసీల్దార్ నిర్మల**
**సర్పంచ్ పనుగట్ల శ్రీనివాస్ గౌడ్**

**అగ్నిధార న్యూస్ సిద్దిపేట గజ్వేల్**

నియోజకవర్గం జగదేవపూర్ మండలం మేజర్ గ్రామపంచాయతీ లో సర్పంచ్ పనుగట్ల శ్రీనివాస్ గౌడ్ తహసీల్దార్ ఆధ్వర్యంలో ఎస్ ఐ ఆర్ పైన బి ఎల్ ఓస్ గ్రామ పంచాయతీ వార్డు నెంబర్లుకు సిబ్బందికి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్బంగా తహసీల్దార్ నిర్మల మాట్లాడుతూ ప్రత్యేక సమగ్ర సవరణ భారత ఎన్నికల సంఘం ఓటర్ల జాబితా సరిచేయడానికి మెరుగుపరిచడానికి ఒక పెద్ద స్థాయి ప్రక్రియ అని అన్నారు. ఈ ప్రక్రియ లో బూత్ లెవల్ అధికారులు ఇంటింటికి తిరిగి ఓటర్లను వివరాలు సేకరిస్తారు. ఎస్ ఐ ఆర్ ముఖ్య ఉద్దేశ్యం అనర్హులు చనిపోయినవారు లేదా డూప్లికేట్ ఓటర్ల పేర్లు జాబితా నుండి తొలగించడం కొత్త ఓటర్ల ను నమోదు చేయడం ప్రధాన ఉదేశ్యం. అదేవిధంగా సాధారణంగా సవరణల మాదిరిగా కాకుండ ప్రతి ఓటరు తమ వివరాలు స్పష్టంగా నిర్ధారయించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఆర్ ఐ ఆరీఫ్ జి పీఓ ఉప సర్పంచ్ మచ్చ గణేష్ బి ఆర్ ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు బుద్ధ నాగరాజు మాజీ ఎంపీటీసీ కొత్త కవిత శ్రీనివాస్ రెడ్డి బి ఆర్ యస్ సీనియర్ నాయకులు దాచారం కనకయ్య వార్డు నెంబర్లు బత్తిని శ్రీనివాస్ బచ్చలి భాస్కర్ మచ్చ బాబు ఎండీ ఇస్మాయిల్ దప్పు సంధ్య సాయి కుమార్ మంజుల బాల్ నర్సయ్య కొంపల్లి నర్సిములు అలీమ్ గ్రామ పంచాయతీ సిబ్బంది బాలకృష్ణ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



# సుకుమారి వెనకున్న రహస్యం

తిరువీర్, ఐశ్వర్య రాజేష్ జంటగా నటిస్తున్న తాజా చిత్రం 'ఓ..సుకుమారి'. భరత్ దర్శన్ దర్శకుడిగా పరిచయమవుతున్న ఈ చిత్రాన్ని గంగా ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై మహేశ్వర్ రెడ్డి నిర్మిస్తున్నారు. ఈ నెల 17న ప్రేక్షకుల ముందుకురానుంది. శుక్రవారం థియేట్రికల్ ట్రైలర్‌ని అగ్ర దర్శకుడు అనిల్ రావిపూడి లాంచ్ చేశారు. కథానాయిక దామినికి ఊరంతా భయపడుతుంటారు. అందుక్కారణం..ఆమెను ఎవరైనా తాకితే వారికి కరెంట్ షాక్ కొడుతుంది. ఈ రహస్యాన్ని దాచిపెట్టి ఆమెకు హీరోతో పెళ్లి చేస్తారు. ఆ తర్వాత అసలు విషయం తెలిసిన హీరో ఎలాంటి పరిస్థితులు ఎదుర్కొన్నాడు? వారి దాంపత్యం ఎలా సాగింది? అన్నదే ఈ చిత్ర కథాంశం. పల్లెటూరి నేపథ్యంలో ట్రైలర్ ఆద్యంతం వినోదం, భావోద్వేగాల కలబోతగా సాగింది. మురళీధర్ గౌడ్, విష్ణు ఓయి, ఝాన్సీ, ఆమని తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: భరత్ మంచిరాజు, దర్శకత్వం: భరత్ దర్శన్.

# మళ్లీ షురూ

'వారణాసి' షూటింగ్ పనులు మళ్లీ ఉపందుకున్నాయి. మహేశ్‌బాబు హీరోగా రాజమౌళి దర్శకత్వంలో రూపొందుతున్న సినిమా 'వారణాసి'. ప్రియాంకా చోప్రా పృథ్వీరాజ్ సుకుమారన్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. ఈ సినిమా షూటింగ్‌కు ఇటీవల చిన్న విరామం వచ్చింది. దీంతో కుటుంబంతో కలిసి విదేశాలకు విహార యాత్రకు వెళ్లారు మహేశ్‌బాబు. మరోవైపు తన గత చిత్రాలు (ఆర్ఆర్ఆర్, బాహుబలి, ఈగ, మర్యాద రామన్న) పారిస్‌లో ప్రదర్శితమైన నేపథ్యంలో అక్కడికి వెళ్లారు రాజమౌళి. తాజాగా ఈ ఇద్దరూ హైదరాబాద్ చేరకున్నారని సమాచారం. దీంతో 'వారణాసి' షూటింగ్ మళ్లీ షురూ అయ్యిందని తెలిసింది. ఈ సినిమా కొత్త షెడ్యూల్ ఈ వారంలోనే ప్రారంభం కానుందట. ఈ షెడ్యూల్‌లో మొదట మహేశ్‌బాబు పాల్గొనరని, ఈ నెల 16 తర్వాత పాల్గొంటారని సమాచారం. ఈ షెడ్యూల్‌లో ఓ భారీ యాక్షన్ సీక్వెన్స్ చిత్రీకరించేందుకు సన్నాహాలు చేస్తున్నారట. ఈ షూట్‌లో దాదాపు 3 వేల మంది జూనియర్ ఆర్టిస్టులు పాల్గొంటారని భోగట్టా. కేఎల్ నారాయణ, ఎస్ఎస్ కార్తికేయ నిర్మిస్తున్న ఈ చిత్రం 2027 ఏప్రిల్ 7న రిలీజ్ కానుంది.





# కనకరాజు వచ్చేది ఆరోజే!

వరుణ్‌తేజ్ కథానాయకుడిగా నటిస్తున్న 'కొరియన్ కనకరాజు' చిత్రాన్ని ఆగస్ట్ 7న విడుదల చేయబోతున్నట్లు మేకర్స్ ప్రకటించారు. ఇండియన్-కొరియన్ కల్చర్ కలబోతగా హారర్ కామెడీతో ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. మేర్లపాక గాంధీ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రానికి రాజీవ్ రెడ్డి, సాయిబాబు జాగర్లమూడి నిర్మాతలు. రిలీజ్ డేట్ అనౌన్స్‌మెంట్ సందర్భంగా శుక్రవారం కొత్త పోస్టర్‌ను విడుదల చేశారు. ఇందులో వరుణ్‌తేజ్ ఓ చేతిలో కత్తి, మరో చేతిలో గ్రెనేడ్ పట్టుకొని రఫ్ అండ్ అల్ట్రాస్టైలిష్ లుక్‌లో కనిపిస్తున్నారు. కొరియన్ గ్యాంగ్‌స్టర్ నేపథ్యంలో రూపొందుతున్న ఈ కథలో వరుణ్‌తేజ్ పాత్ర కొత్త పంథాలో ఉంటుందని మేకర్స్ తెలిపారు. రితికా నాయక్ కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: తమన్, రచన-దర్శకత్వం: మేర్లపాక గాంధీ.



# ప్రమోషనల్ పోస్ట్‌కు పదిలక్షలు?

సినిమాల పరంగా విజయాలు తక్కువే అయినా అచ్చ తెలుగందం శ్రీలీల క్రేజ్ ఏమాత్రం తగ్గడం లేదు. అందుకు యూత్‌లో ఈ భామకున్న ఫాలోయింగ్‌ను కారణంగా చెప్పొచ్చు. చూడముచ్చటైన రూపలావణ్యం, చలాకీ నటనతో ఈ భామ కుర్రకారులో మంచి ఫాలోయింగ్‌ను సంపాదించుకుంది. ఈ నేపథ్యంలో ఈ సొగసరి సినిమాల కంటే సోషల్‌మీడియా ద్వారానే భారీగా డబ్బులు సంపాదిస్తున్నట్లు తెలిసింది. శ్రీలీల ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో 17 మిలియన్ల ఫాలోవర్స్ ఉన్నారు. ఈ వేదికలో ఒక్క ప్రమోషనల్ పోస్ట్‌కు ఆమె 5 నుంచి 10 లక్షల వరకు ఛార్జ్ చేస్తున్నట్లు తెలిసింది. మొత్తంగా నెలరోజుల్లో దాదాపు 50 లక్షల వరకు ఈ భామ ఆర్జిస్తున్నదని ఇండస్ట్రీ ట్రేడ్ వర్గాల్లో వినిపిస్తున్నది. సోషల్‌మీడియాలో బ్రాండ్ కొలాబరేషన్స్ ద్వారా పెద్ద మొత్తంలో ఆర్జిస్తున్న కథానాయికల్లో శ్రీలీల ఒకరని చెబుతున్నారు. మరి ఈ వార్తల్లో నిజమెంతో తెలియదు కానీ.. ట్రేడ్ వర్గాల్లో మాత్రం బాగా ప్రచారమవుతున్నది.

Printed Published Edited and Owned by Chegonda Ravikumar Yadav.Printed at Sri Laxmi Printing Press H.NO.4_6_157 Peddapalli Pin co.505172 State Telangana
TITLE CODE:TELTEL02040 EDITOR: Chegonda Ravikumar Yadav Contact Number.8008817828. Email.agnidharanews@gmail.com http://www.agnidharanews.com